
ప్రకాశకులు
ఈశ్వరబుక్ డి


OFFICE OF THE

భయంకర ధనాశాపిశాచము.

గ్రంథకర్త్రి:— ఆచాట సత్యవతీదేవిగారు.

ఆంధ్రదేశమున [illegible] రిణాము లతి బాహుళ్యముగ నానా టికి మారుచున్నవి. అట్టి తరుణమున సర్వజన గ్రాహ్యమగు భాషలో సాంఘికన వలలను బ్రచురించు టత్యావశ్యకమే యని లోకము గ్రహిం పక పోవదు. [illegible] మానవుపాలక పర మార్థము. అట్టి [illegible] ధర్మార్థ కామమోక్షంబు లనియెడి నాలుగ [illegible] కలికాలంబున అర్థకా మములు [illegible] వేనవేలు దుష్కృత్య ము [illegible] ' అని పెద్దలుచెడి వియున్నా [illegible] మనట్టి కథానకమే. తెనుగు నాటను [illegible] పాల మద్దిచుచటుల నొక ఆం ధ్రి [illegible]

[illegible] డితుడగు పాపారాయ [illegible] [illegible] ములు చదువ వలసిన దేకాని [illegible] కుడగు సత్యవంతుని సత్య [illegible] పాపారాయుడు తన నమ్మిన బాట గు అ [illegible] ముస ద్రోయుచుట, సత్యవంతుడు [illegible] సుశీల సహగమనమునకు సిద్ధమగు చుండ [illegible] గావచ్చుట. సాధుసాత్వి [illegible] పాపమునకు దగిన [illegible] పేమతత్వము మొదలగు ననేక [illegible] ములును. [illegible] ములును, నీతి [illegible] చదువరుల [illegible] బాగుగు [illegible] యువతీయువకులు ను [illegible] తప్పక చదువదగినది. [illegible]! నేటి సాంఘిక [illegible] నాయకమగు. చదివిన తర్వాత పైయంశములను నీవే గ్రహించి [illegible] నెప్పుడు ప్రచురించుగని [illegible] దువు. నేడే [illegible] కొనుము. వెల రూ. 1 — 0 — 0

ఆఫీసులో హత్య

(డిటెక్టివు నవల).

గ్రంథకర్త:

జె. వి. రాధాకృష్ణన్.



ప్రకాశకులు:

కర్రా అచ్చయ్యా అండ్ సన్స్,

ఈశ్వర బుక్కు డిపో,

రాజమండ్రి.

1937

—

వెల రు 1–0–0.

మొదటి కూర్పు.

ఇంపీరియల్ ప్రెస్,
రాజమండ్రి.

భూమిక—

ఈ నవల ఆంగ్లమున మారిస్ బి. డిక్సు అను నవలాకారునిచే వ్రాయఁబడిన ,, దిడెడ్ కాన్విక్ట్సు సీక్రెట్ '' 'The Dead Convicts secret' అను నవలలోని కథ నాధారముచేసికొని వ్రాసినాను. విజ్ఞులిందలి గుణములనే గ్రహింతురని నమ్మిక.

'ప్రొఫెష్నియల్' ఏజన్సీ,
23—7—37.

గ్రంథకర్త:
జె. వి. రాధాకృష్ణన్.

ప్రకా॥ విషయసూచిక

—॥—

ఓం. అవిఘ్నమస్తు.

ఆస్తి మహోపాత్యా

ఒకటవ ప్రకరణము.

" 6 లక్షల విలువైన నగలు "

" మోహన్‌విల్లా" మదరాసుకు పదిమైళ్లదూరములో ఉన్నప ల్లావరములో నున్న చక్కని భవనము. భవనమునకు ముందు నూరుగజ ములమేర చక్కని తోట- గులాబి, మల్లె, జాజి, సంపంగి. పొగడ, మామిడివృక్షములు- ప్రక్క మోటారుగారేజీ, వీనిమధ్య వివిధములైన రంగులతో నొప్పు కుడ్యములు గల ఆభవనము చాల మనోజ్ఞముగ నున్న ది. ఈ మోహనవిల్లాలో కాపురమున్నది కోటీశ్వరుడైన సోమసుందర చె ట్టియారు. నాటుకోటుచెట్లులలో నితడే యపారభాగ్యవంతుడు. అతడు మదరాసులో నున్న బ్యాంకులలో- ఇన్సూరెన్సుకంపెనీలలో — వాణిజ్య సంస్థలలో పెక్కింటికి డైరెక్టరు. వయస్సు సుమారేబదివత్సరములుం డవచ్చును. అతని ఏకైకపుత్రిక రాజ్యలక్ష్మి. ఆమెకు పద్రెండు లేక ప దమూడు సంవత్సరముల వయస్సుండును. ఆయింటిలో సౌక పదినుంది నౌకరులు- ఇద్దరు గుమాస్తాలు- ఒకటైపిస్టు నిరంతరము పనులు చూ చుదురు. చెట్టియారు కోటీశ్వరు డగుటచే ప్రఖ్యాతి నందుటయేగాక- మరి యొకవిశేషమునకు గూడ పేరందినాడు. అతనిదగ్గర ఆరులక్షలరూపా యల విలువైన వజ్రాభరణము లున్నవి. ఇరువదిసంవత్సరములకు పైగా కష్టపడి, దేశదేశములు తిరిగి సంపాదించిన యానగలలో నీలములు, ప చ్చలు, వజ్రములు, అమూల్యములైనవి యుండుటయేగాక ఆవజ్రములు చారిత్రకముగ ప్రసిద్ధి నొందినవి. వానిలో నొక్కవజ్రము నతడు లండను లో రెండులక్షల యేబదివేలరూపాయలకు కొనె నట! అది ప్యాట్లాండు

దేశపు ప్రభువులనుండి ఫ్రాన్సుకు గొంపోబడి, ఫ్రాన్సులో మేరీ అంటోనీ
యూ అను సుందరాంగిచే విక్రయింపబడెనట. ఆ యాభరణము లన్నింటి
ని సోమసుందరచెట్టియారు గారితో నిర్మింపబడిన తనశయ్యాగారములో
ని యినుపమందసములో భద్రపఱచి నిద్రించుచుండును. అదిగాక మదరా
సులోని సిటీ పోలీస్ స్టేషనుకు, లోకల్ పోలీస్ స్టేషనుకు, సెంట్ థామ
స్ మౌంటులోని రిజర్వుపోలీస్ స్టేషనుకును టెలిఫోను కనెక్షనుల నేర్పా
టు చేసి యుంచుకొనెను. ఆ యాభరణములకొఱకై యతడు డిన్నికట్టుది
ట్టముల జేయుటయేగాక వానిని ఇంపీరియల్ యిన్సూరెన్సు కంపెనీలో
'బర్గ్లరీ' భీమా చేయించెను. మిగిలిన తనయావత్తు ధనమును అతడు
బ్యాంకులలో నుంచెను. దొంగలు తలచుకొన్నచో యిన్ని కట్టుదిట్టము
లను మించిన మార్గమే వారికి లభింపక పోవునా?

అనా డాదివారము. ఆకసము విస్తారమేఘాచ్ఛన్నమై యుండుటచే
చంద్రుడు కాన్పించుటలేదు. జగన్మాతయు వెలవెల పోవుచున్నట్లుండు
చీకటిలో నిండి యున్నది. ఆరాత్రి పదునొకండుగంటలు టంగు టంగుమని
హాలులోని గడియారము కొట్టినంతనే సోమసుందరచెట్టియారు శయ్యా
గారములో నిద్రించుట కేగినాడు. సరిగా పదునొకండుగంటల ముప్పదిని
మిషములు దాటగానే ఆభవనములో నున్నవారెల్లరు నిద్రాముద్రితులై
నారు.

పదినిమిషములు గడచినవి. ఒక పొట్టిమనుజుడు ఆభవనముయొ
క్క ఆవరణములో వెనుకవైపుననున్న మల్లెపొదిరి చాటుననుండి మెల్ల
గా యీవలకు వచ్చి, గేటువైపు చూచినాడు. ఎల్లెడల నిశ్శబ్దముగా
నున్నది. దూరమున నప్పుడప్పుడు కుక్కలు మొఱుగుట వలనగాని, కా
రులు బాక్ బాక్ మనుటవలనగాని యానిశ్శబ్దతకు భంగము నాపాదిం
చుచున్నది. అతడు స్నేహితులకొఱకు యెదురు చూచుచున్నాడు. అతడు
కూర్చుండి నేలకు చెవినొగ్గి తనమిత్రుల యడుగుల సవ్వడి వినిపించునే

మో యని చూచినాడు. ఇంతలో వెనుకనుండి ఒకబలమైన చేయి యా
తని కంఠముపై బడినది. పొట్టివా డసలే పిఱికిపంద. అతడు హడలిపో
యి 'అయ్యో!' యని యఱచు నంతలో "నోరు మూయుము. నేను- వై
ద్యనాథన్" అనినాడు.

గోవిందరాము (పొట్టివాడు) ధైర్యము తెచ్చుకొని, ఫాలభాగము
నావరించియున్న స్వేదబిందువుల నాధారముతోనే తుడుచుకొని మెల్లగా
"మీనన్ వచ్చినాడా? అంతయు ననుకొన్నప్రకారమే జరుగునుగదా!"
యనినాడు.

కృష్ణమీనన్ మరొకపొదచాటునుండి యీవలకు వచ్చినాడు.
వైద్యనాథన్ "ఓ. కే, మన మీకార్యము సాంతముగ నెరవేర్చుటకు
అరగంటమాత్రమే వ్యవధి. అంతకు మించి ఒక్కనిమిషమైన ఆలసించు
టకు వీలులేదు. మొదట నైటువాచరును జాగ్రత్త సేయుద" మనినాడు.

గోవిందరాము:—నేను అరగంటనుండి కనిపెట్టుచునే యున్నాను.
అత డీభవనము చుట్టివచ్చుటకు మూడునిమిషములు పట్టును.

వైద్యనాథ నిట్లనినాడు—"మనప్లానుకు భిన్నముగా నేమియు సంభవిం
పదు. ఉండుడు. ఇప్పుడే వచ్చెదను."

ఇట్లు పలికి వైద్యనాథ నాచీకటిలో మాయ మైనాడు. అయిదు
నిమిషములలో నతడు తిరిగి వచ్చినాడు. అతనిభుజముపై స్మృతిహీను
డై పడియున్న నైటువాచరును గోవిందరాము, కృష్ణమీనను చూచినా
రు. వైద్యనాథ నావాచరును నిర్లక్ష్యముగా నాపచ్చికనేలపై జారవిడి
చినాడు. పిదప నతని కరచరణముల నొకత్రాడుతో బంధించినాడు.

ముప్వురును ముందుకు పోయినారు. వైద్యనాథను పొడవరి, బ
క్కపలాచని మనిషి. మీనన్ స్థూలకాయుడు, గోవిందరాము పొట్టి,
పిఱికిపంద. ముప్వురును ఎంతమాత్రము అలుకుడు కాకుండ భవనములో
సోమసుందరచెట్టియారు శయ్యాగారముగ నేర్పరచుకొనిన గదిచెంత కే

గినారు. ఆచిన్నగ్యాంగుకు వైద్యనాథను లీడరు. మీననుకూడ ప్రతిభా
శాలియైన చోరుడే గాని, 'బ్రెయిన్ వర్కు' పనికిరాని కరకుమనుజుడు.
పొట్టిగోవిందరాము ఆశకు మితిలేదు. కాని, యాపాదమస్తకము వానికి
భయమే. మీననుభుజమున కొకసూట్ కేసు వ్రేలాడుచున్నది. ఆసూట్
కేసులోనే మున్నదోగాని, అంతబలశాలియైన మీననే యాంభారము
వహింపజాలకుండెను.

ముప్పురును ఆగదిచెంత ఆగినారు. శయ్యాగారములోని యినుప
మందసము తెరచుభారము మీనను వహించినాడు. మదరాసురాజధా
నిలో నెంతటి బలమైన యినుపమందసమునైనను నిట్టె పగులగొట్టు సా
మర్థ్యము మీననుకు దక్క నింకెవ్వరికిని లేదని నొక్కి చెప్పవచ్చు
ను. పొట్టిగోవిందరాము స్టేషన్లవద్ద—యీవెసింగు బజారులోను-జేబులు
కత్తిరించుట, పిక్ పాకెట్ చేయుట—యీక్లాసులోనుండి నాటిరాత్రి
కొంచెము హైక్లాసు రాబరీకి వెళ్లుటకు కారణము-అతనికి గోడలు-ఎంత
టి యసాధ్యము లైనవైనను త్వరితగతి నెక్కుటంలోగల ప్రావీణ్యమే.

సోమసుందరచెట్టియారు శయ్యాగార మామేడలోని మొదటి
యంతస్తులో నున్నది. పొట్టిగోవిందరాము వెంటనే ఓడలోని నావికుడు
త్రాటిపై కెక్కునట్లు చరచర నాయుశ్యము నెక్కి, తెరచియున్న యా
గదికిటికీనుండి మెల్లగా లోని కురికినాడు. అతనిచేతిలోనున్న త్రాటిని
చెట్టియారు శయనించియున్న మంచమునకు కట్టివైచినాడు. మరొకచేతి
లోనున్న క్లోరోఫారముతో నిండిన జేబురుమాలును చెట్టియారు నాసికా
రంధ్రములచెంత నుంచినాడు. అతడు చైతన్యము కోల్పోయెనని నిర్ధరిం
చుటకై యొకసారి ఫాలరంగమును తాకి చూచి, యాత్రాటిని మెల్లగా
క్రిందకు విడిచినాడు. ఆ త్రాటిచివర నొకత్రాటినిచ్చెన కట్టబడియున్నది.
రబ్బరుహుక్కులు త్రాటి కమర్చబడినవి. వాని నతడు కిటికీమధ్యనుండు
యినుపబద్దెకు జాగ్రతగ తగిలించి, తాను క్రిందకు దిగిపోయినాడు.

వైద్యనాథ నానిచ్చెనకు మరొకబలమైన త్రాడు కట్టి రెండవకో
న బరువుగానున్న సూట్ కేసు చుట్టు త్రిప్పి కట్టినాడు. ఆసూట్ కేసుపై
న గోవిందరామును కూర్చుండనియమించి, వైద్యనాథను, మీనను పైకె
క్కి- చెట్టియారుగదిలో ప్రవేశించినారు. గోవిందరాము గోడకు జేరగిల
బడి యాసూట్ కేసుపై కూర్చుండి యొక్క-దీర్ఘనిశ్వాసము విడిచినాడు.

ఆభవనము శ్మశానవాటికవలె ఎంతో నిశ్శబ్దముగ నున్నది. దొం
గలుప్రవేశించినచో పోలీసుస్టేషనులలో బర్గరీ అలారముకొట్టునట్టియంత్ర
ములపై సంపూర్ణవిశ్వాస ముంచి సోమసుందరచెట్టియారు నిద్రాసక్తుడై
మత్తుమందు విశేషముచే స్మృతివిహీనుడై పడియుండెను. ఆవిధముగా
అలారముగంటలపై నాధారపడియుండుట కంటె చెట్టియారు నాలుగై
దు శునకములను భవనమున కట్టివైచియుంచుట యెంతో మేలైయుండు
ను. అలారము గంటలు మ్రోగి తాము పట్టుబడవలసిన యవసరమే
ప్రాపించుచో తమకడ నున్న రివాల్వరులతో వారిపని పట్టుటకే మీనను,
వైద్యనాథను నిశ్చయించుకొని, కార్యాచరణకు గడంగినారు. గోవింద
రాము ఆవిధముగా నిరువది నిమిషములు కూర్చుండినాడు. అతనికి నిమి
షమొక యుగముగా తోచుచున్నది. ఆతోటలోని చీకటినీడలు మనుజు
లవలె—పోలీసులవలె నతనికి గోచరింప సాగినవి.

చెట్టియారుగదిలో పెట్టెలలో నున్న విలువైన వస్తువులను జేబు
నం దుంచుకొని, మీనను తనకడనున్న యంత్రము నినుపమందసము
తలుపునకమర్చి, స్విచ్ నొక్కు-సరికి ధన్ మని చప్పుడై తలు పూడిపోయి
నది. దానినెత్తైన క్రిందకు దింపి, యినుపమందసములోని వజ్రాభరణ
ముల నెత్తుకొనిపోవుటయే మిగిలినపనిగాయుండెను. మీనా నిట్లనినాడు.

" వైద్యనాథన్ ! ఆపరుపును యినుపపెట్టె దగ్గఱకు లాగుము.
పఱుపుపై తలుపును పడవేయుట వలన నంతశబ్దము కాజాలదు."


చైతన్యము కోల్పోయి పడియున్న చెట్టియారు శయనించియున్న స్ప్రింగుపఱుపును వైద్యనాథ సీవలకు లాగినాడు. మరుక్షణమున నా యినుప మందసము యొక్క తలుపు పఱుపుపై గభీలుమని పడినది. ఆశబ్దమునకు భవన మంతయు నదరినది. పైయంతస్తుచివరనున్న గోపుర మున కొక పెద్దగంట కలదు. ఏయంత్రము లెట్లు పనిచేసినవో కాని ఆ గంట గణగణ మ్రోగసాగినది. ఆప్రాంతములోనివారి నందఱను మేల్కొలుపగల యాగంటశబ్దము మీనను వైద్యనాథునలనే నిశ్చేష్టుల గావించినది. క్రిందనున్న గోవిందరాము భీతి రెట్టింపైనది. అతడు గజగజ వణక సాగినాడు. నోటినుండి మాట వచ్చుట లేదు. భవన మంతయు విద్యుద్దీపములు వెలిగి ఒక్కమాఱు దేదీప్యమానముగ వెలుగొందినది. అతడు పారిపోవుట యుక్తమని యూహించినాడు కాని, హంతకుడైన వైద్యనాథను ‹ అడుగు కదలి వెళ్ళితివా సిన్ను ముక్కముక్కలుగా నరికెద' న ని భయపెట్టినాడు. అన్నంతపని తప్పక చేయు స్వభావ మతనిది. కాని, గోవిందరాము యెంతోసేపు యీరీతిగా ఆలోచించుచుండ నగత్యము లేక పోయినది.

చెట్టియారు శయ్యాగారములోని విద్యుద్దీపము వెలిగినది. ఇనుప మందసములోని వజ్రాభరణములను— కొన్నివందలరూపాయలను తీసి కొనిన మీనను వందరూపాయలనోట్లను లెక్కపెట్టినాడు. పదినోట్లవి అయిదు వైద్యనాథునకిచ్చి— అయిదు తాను తీసికొని, నగలు చెట్టి యారుగదిలోనుండి తీసికొన్నసూట్‌కేసులో నుంచి వైద్యనాథునకిచ్చి నాడు. కిటికీ నెక్కి ‹‹ ప్యాట్రీ!'' అని పిలిచి సూట్‌కేసు త్రాడుసహాయమున జార విడిచినాడు. గోవిందరాము ఆసూట్‌కేసు నందుకొని, రోజులకొలది ఆలోచించి ప్లాను వేసినప్రకారము ఏబదిగజములదూరములోనున్న అడవిలోనికి పారిపోయినాడు.

వైద్యనాథను సూట్ కేసును గోవిందరాము కందించుచుండ గా మీనను లాంపులోని స్క్రూడ్రైవరును తీసి ఎలెక్ట్రిక్ మెయిన్ నొక్కినాడు. మేడమీది దీపము లన్నియు నారిపోయినవి. వెంటనే శయ్యాగారమునుండి యిర్వురును వరండాలోనికి పోయి, వారి కడ్డము వచ్చిన యొక్క నౌకరుకు రెండు తగిలించి భవనముయొక్క వెనుకవైపుననున్న గోడ దాటినారు. పదినిమిషములు గడచినపిదప నొక టూసీటరుకారులో మీనను, వైద్యనాథనులు మదరాసువైపు బయలుదేరినారు. ఎవరైన నడిగినచో ఉదయమున చెంగల్పట్టుకు బోయి తిరిగి వచ్చుచున్నామని చెప్పుటకు నిశ్చయించిరి. వారిని చెట్టియారు భవనములోని నగలదొంగతనము సందర్భమున ననుమానించుటకు వారిదగ్గర ఏమియును లేదు.

గోవిందరాము ఆనగలతో నిండినసూట్ కేసును పాతిపెట్టిమెవ్వరును చూడకుండ పల్లావరములోనే కాఫీహోటలుప్రక్క తాను పదిరోజులనుండి అద్దెకు తీసికొని యున్న గదిలోనికి వెళ్ళి, శయనించినాడు. రాత్రి తొమ్మిదిగంటల కతడు గదిలోనికి శయనించుటకు హోటలులోనుండి వెళ్ళుట మేనేజరు చూచినాడు. 9—20 నిమిషముల కతడు కిటికీనుండి క్రిందికి దుమికి, సోమసుందరచెట్టియారు భవనమువైపు వెళ్ళుట నెవ్వరును చూడలేదు.

కాని, నక్కవలె జిత్తులమారియైన గోవిందరాము, వైద్యనాథను చెప్పినది తూ చా తప్పకుండ చేయలేదు. వారు తన్ను విశ్వసించి, ఆరు లక్షలరూపాయల విలువైన నగలు చేతిలో పెట్టినను, యితడు వారిని నమ్మక తనయిచ్ఛవచ్చినచొప్పున నాటకమాడ నిశ్చయించుకొనెను.



రెండవ ప్రకరణము.

« పూనమల్లి హైరోడ్డు

ఎంతో చాకచక్యముగ జరిగిన ఆ నగలచౌర్యమునుగూర్చి పల్లావరం పోలీసుస్టేషనునుండి మదరాసులోని యన్నిపోలీసుస్టేషనులకు వెంటనే టెలిఫోను చేయబడుటచే తాత్కాలికముగ వల పన్నబడినది. మదరాసులోని సి. ఐ.డి. శాఖ యిన్స్పెక్టరు శ్రీనివాసన్ వెంటనే తనయసిస్టెంటులను హెచ్చరించినాడు. వారతని యాజ్ఞల ననుసరించి కూపీ తీయ ప్రయత్నించినను ఫలింపలేదు.

సోమసుందరచెట్టియారు భవనమునకున్న గోపురఘంటానాదము వినినంతనే పల్లవరం పోలీసుసబిన్స్పెక్టరు ఫోనులో నన్నిస్టేషనులను, బీటులను హెచ్చరించినందున వైద్యనాథను మీసములున్నకారు ఒకటిరెండుచోట్ల ఆపబడెను. మొదట పోలీసులు కారు నాపి, వైద్యనాథను నెచ్చటినుండి వచ్చుచున్నారని యడుగగనే యతడు చిన్నజమీందారువలె తీవిగ చెంగల్పట్టునుండి వచ్చుచున్నా నని చెప్పినాడు. తా మిరువురును రాయపురములో కల్మండపము వీధి 52 వ నెంబరు సౌధమున వసింతుమని చెప్పుట,మోటారులైసెన్సుచూపుట జరిగినంతనే పోలీసులువిడిచిరి.

మూడుమైళ్ళు వెళ్ళునరికి పోలీసుసార్జెంటు కారు నాపి ప్రశ్నలవర్షము వారిపై కురిపించినంతనే వైద్యనాథను తటాలున క్రిందకు దిగి, « సార్జెంట్! ఏమి యీవైపరీత్యము? ఉదయమున చెంగల్పట్టు నుండి బయలుదేరినది మొదలు ఎన్నిసార్లని కారు నాపి పోలీసులకు సమాధానము చెప్పుము?'' అని అడిగినాడు.

« ఆగర్డ్లాందరకు సమానముగనే వర్తించును. పల్లావరం మోహన్ విల్లాలో నగలు దొంగిలింపబడినవి.''

« అరే! సోమసుందరచెట్టియారుభవనముననే దొంగలు పడినారా? దారి

పొడుగునను రక్షకభటులచేతను, పోలీసు ఉద్యోగులచేతను మాటిమా టికి ఆపు చేయబడి పరీక్షింపబడు టంత గౌరవప్రదముగ గాన్పించుట లేదు. ఈవిషయములో మీా కేమియు ననుమానము లేకుండ చూచు కొని, మా కొకఉత్తరము నిండు. మీానన్ ! కారునుండి క్రిందకు దిగి, కుషన్లు తొలగించి చూపుడు. కమాన్, సార్జెంట్, " అని నంతనే సార్జెంటు, వైద్యనాథను నిష్కాపట్యమునకు సంతసించి "ఆల్ రైట్. మీారు వెళ్ళిపోవచ్చును" అనినాడు.

"వలదు. దయయుంచి పరీక్షించుడు" అని వైద్యనాథను పలు కగా సార్జెంటు, కారును వారిదుస్తులను, సూట్ కేసును పరీక్షించి, వారు కోరిన ప్రకారము "వీరి ననుమానింప వలసిన యగత్యము లే"దని యొకచీటి నిచ్చినాడు. మఱొకచోట వీరిని సి. ఐ. డి. చీఫ్ యిన్స్పెక్టరు శ్రీనివాసన్ ఆపుచేసి ప్రశ్నించి, సార్జెంటు వ్రాసియిచ్చిన చీటి కూడ చూచినాడు, వైద్యనాథను, మీానను లిద్దరు నంతవరకు ఏచోరికొరకు ను శిక్షింపబడక పోయినను-అనుమానింపబడి, నిఘాలో నుంచదగిన మనుష్యులని పోలీసులు ఒక కన్నుంచినారు. శ్రీనివాసన్ వారిని యెచ్చట యెంతెంత సేపున్నది ప్రశ్నించినాడు వైద్యనాథను, మీాన నులు, యిన్స్పెక్టరు శ్రీనివాసనుకు సమాధానములు చెప్పిన పిదప వెడ లిపోయినారు. శ్రీనివాసను, వారి సమాధానములు సంతృప్తికరముగ లేనందున ననుమానించి, పల్లావరమునకు బయలుదేరి, దారిపొడుగునను యిన్క్వయిరీ చేయసాగినాడు. చెంగల్పట్టు వెళ్ళి-కాఫీహోటలులో నర గంట కాలక్షేపము చేసినామని వైద్యనాథను చెప్పినాడు. ఆయరగంట లో వారు యినుపమందసము తలుపు తెఱచుటకై ప్రయత్నించి -యుం దురా! యని సంశయించినాడు; యినుపమందసము ప్రక్క విడిచివచ్చిన మర (blowing apparatus) వలన గుర్తింపదగిన దేదియు లేదు. కారును తాను పూర్తిగా వెదకినాడు. నగ లేమైనవి? ఆతని యాజ్ఞలు

నలుగడల వ్యాపించి, కార్యరూపము తాల్చినవి. ఈయిరువురిని ఒకకంట చూచుచుండుటకు కొందరు పోలీసులు నియమింపబడినారు; మరికొందరు రక్షకభటులు దొంగవస్తువులు కొనుగోలు అమ్మకములు జరుగుస్థలములను జాగ్రత్తగ మారువేషములతో కనిపెట్టుటకు నియోగింపబడినారు.

ఇదియంతయు చేయుచున్న శ్రీనివాసన్ పల్లావరములోని 'శంకరవిలాస్' హోటలుప్రక్క గదిలో నున్న గోవిందరాము—కథానాయకుడని గ్రహించలేదు. అతడు జేబుదొంగ యని ఇన్‌స్పెక్టరెరుంగును. కాని, అతనికి-వైద్యనాథమునకు నేవిధమున చూచినను సంబంధము కుదురదని నిశ్చయించుకొనినాడు.

ఈ దరియాప్తు సందర్భమున ప్రబలమైన యసంతృప్తి నందినదొక్క- సోమసుందరచెట్టియారే. పోలీసులు వచ్చి వివిధముల ప్రశ్నించుట— అతని కవమానకరముగ-పరుషప్రష్టముగ తోచినది. అతడు చాలకష్టపడి ఒక నెలా-ఏడాది కాదు. ఇరువదివత్సరములు శ్రమపడి సేకరించిన యమూల్యవజ్రములు, రత్నములు—ఒకొక్కవజ్రము చారిత్రిక ప్రసిద్ధి కలది-సంపాదించి తుదకు దొంగలపాలు చేయుట యతని హృదయమున దారుణమైన యావేదనము కలిగించినది. ఆ వజ్రముల నగలన్నియు యిన్స్యూరుచేయబడినందున ఆగులక్షలరూపాయలు తన కాకంపెనీ యెప్పైనను యిచ్చెదరు. అందువలన నార్థికముగ తనకు నష్టమేమియు లేకపోయినను, తన శ్రమ నిరర్థకమగుటయే యతనికి చాల బాధాకరముగ తోచెను. వానిని తానెంతో కష్టపడి—యెన్ని వత్సరములనుండియో సంరక్షించుచున్నపుడు—ఆకస్మికముగ నవి యపహరింపబడుటచే చెట్టియారుకు మతి పోయినట్లున్నది. ఉక్రోష మతిశయింపగా, ప్రతీకారము వెంటనే చేయవలెనని యతడు పూనుకొనినాడు. పోలీసు యిన్‌క్వైయిరీ యారంభమై యిరువదినాల్గుగంటలు దాటకుండగనే సోమసుందచెట్టియారు పూనమల్లిహైరోడ్‌లో ఉన్న డిటెక్టివ

నగేంద్రనాథ ముఖర్జీని కలిసికొనినాడు. కలకత్తానుండి ఏవేవో కొన్ని కేసుల సందర్భములో ప్రఖ్యాతి గాంచిన ప్రైవేటు డిటెక్టివు నగేంద్రనాథుని రాక చెన్నపట్టణమున వ్యాపించినది. అతని సాహసములను గూర్చి వినినవారు, చదివినవారు రోజురోజు వచ్చి అతని దర్శనము చేసి వెళ్లుచుండిరి. అతనితో అసిస్టెంటు గిరీశచంద్రుడును వచ్చి యున్నాడు. వంటలక్క దుర్గాదేవి వచ్చినది. భార్య దేవతి రాలేదు.

నగేంద్రనాథునకు తాను పరిచయము కలిగించు కొనకుండగనే ఆత్రముతో చెట్టియారు "నగేంద్రబాబూ! నా నగలన్నియు నపహృతము లైనవి. ఎంతో కష్టపడి సేకరించిన యమూల్య వజ్రాభరణములు. పోలీసువారీవిషయములో నింతవరకు నేమియు చేయలేదు—వట్టి తెలివితక్కువ రకము—ఎందుకు పనికిరారు. ఇండియాలో నెవరిదగ్గర నిన్ని రకముల వజ్రములు లేవు" అని యుస్సురని యొక నిట్టూర్పు విడిచి యొక కుర్చీలో కూలబడినాడు.

అంతకుముందే ఆచౌర్యమును గూర్చి నగేంద్రనాథుడు వార్తాపత్రికలందు చదివి యున్నాడు. అతడు గిరీశుని వంకతిరిగి "గిరీశా! చెట్టియారుగారికి త్రాగుటకు ముందుగా ఒక కప్పు కాఫీ తెమ్ము" అనినాడు.

"అయితే నన్నెరుగుదువా; నగేంద్రబాబూ!" అనినాడు చెట్టియారు.

గిరీశుడు లోపలికి పోయి కాఫీ తీసికొని వచ్చినాడు. ముగ్గురును కాఫీ త్రాగినారు.

"నేను న్యూస్‌పేపరులో చదివినాను. ఆయాభరణము లన్నియు భీమా చేయబడిన వనుమాట నిజ మేనా?"

"దరిద్రపు యిన్స్యూరెన్సుధనము నా కెందులకు! నేను వద్దుటకు బదులు—ధననష్ట మేమియు లేనందున నవ్వవలె నని పోలీసుల

తలంపు. సాధనము మరల నట్టి వజ్రముల సంపాదింప గలదా ? మేరీ ఆంటిమో నెట్ ధరించిన కంకణము వజ్రములతో పొదిగినది నేను యెంత ప్రయత్నించి, ఎంతసొమ్ము ఖర్చుపెట్టి సంపాదించినాను ? అయ్యో ! ఇన్స్యూరెన్సులు—"

ఇప్పుడు నగేంద్రనాథున కంతయు సంపూర్ణముగ బోధపడినది. "అట్లయిన మీ తరఫున నన్నుపని చేయు మని మీ యభిప్రాయ ?" మని నగేంద్రనాథు డడిగినాడు.—

"నా నగలు నాకు కావలెను ! "

"ముందుగా దొంగ దొరకవలెనుగదా ! అయితే మిస్టర్ చెట్టియార్ ! ఈన్యూస్ పేపరు రిపోర్టులు సరిగనే యున్నవా ! "

"ఆహా ! పోలీసులకంటె పత్రికావిలేఖరులకే వివరములు ఎక్కువగా తెలిసినట్లున్నది. ఈచౌర్య మొక్కరిపని కాదు. ఒక దరిద్రుడు నాకు మత్తుమందు నిచ్చినాడు. ఇనుపపెట్టి తలుపు ఊడిపోయినది."

అతడు స్మృతిహీనుడై యుండగా యినుపసుందసము తెరువబడి, నగలు దొంగిలింపబడి నందున నగేంద్రనాథుడు దొంగలను గూర్చిన వివరము లంతగా చెట్టియారుకు తెలియవనియు—నతనిని సాధ్యమైనంత త్వరగా పంపి, పోలీసులతో ప్రమేయము కలిగించుకొనుట యుక్తమని తలంచినాడు—

"మీదగ్గర నగల లిస్టున్నది గదా ! "

"అవు" నని చెట్టియారు బదులు పలికినాడు—ఆ లిస్టును నగేంద్రనాథుకు చూపి "మనము నగలను రాబట్టుకొను సందర్భమున పోలీసువారిమీదనె విశేషముగ నాధారపడవలసియున్నది. వెంటనే యీలిస్టు పదివేలకాపీలు ప్రింటుచేయించి పంచిపెట్టుము. అప్పుడు నగల వర్తకులు దొంగసొమ్ములను కొననలవాటుగల వర్తకుల సంఖ్య హెచ్చగును. అపుడు మనము సరియైన దారిలో నుందుము. "

అట్లే చేయుదు నని సోమసుందరచెట్టియారు తనతరఫున పనిచే యుటకు నగేంద్రబాబును కుదుర్చుకొని, పోలీసుశాఖ కొకయుత్త రము నిచ్చి వెళ్ళిపోయినాడు—

«ఇన్నురెన్ను సామ్ము రాబట్టుకొన్న తరువాత నితడు మనకు తెలియని చోరులసాయమున నానగలను కొనితీరును. ఇందువలన మన కన్నిపూలలనుండి చిక్కు లేర్పడు"నని నగేంద్రబాబు పలికినం తనే గిరీశుడు సాశ్చర్యముగ ముక్కుపై వేలిడుకొనినాడు.

మూడవ ప్రకరణము.

"బోనులోనికి వచ్చినఎలుక"

మరునాటి ఉదయమున గిరీశునితో కలిసి నగేంద్రనాథుడు పల్లా వరమున కేగి మోహాన్ విల్లాను పరిశీలించినాడు. శయ్యాగారము, కిటికీ, తోటలో గదిప్రక్కనున్న నేల యన్నింటిని పరిశీలనాపూర్వ కముగ నగేంద్రనాథుడు, గిరీశుడు కలిసి చూచి, సి. ఐ, డి. యిన్స్పె క్టరు శ్రీనివాసను పంపిన రిపోర్టులో నంతయు నొక్కవిషయమున తప్ప సరిగనే యున్నదని గ్రహించినారు. వైద్యనాథను, మీనను లే యాచోరీకి బాధ్యులు. మిక్కిలి తెలివితో ప్రవర్తించినందున వారి నరెస్టుచేయుటకు తగిన సాక్ష్య మేమియు లేదు. వారి ననుమానిం చుటకే నిశ్చయించినాడు గాని, శ్రీనివాసను గోవిందరాము పిక్ పా కెట్ (జేబుదొంగ) యగుటచే వానికి ప్రాముఖ్య మీయలేదు.

నగేంద్రనాథు డిచ్చుటనే శ్రీనివాసను నభిప్రాయముతో నేకీభవించలేక పోయినాడు. ‹ఆదరిద్రునితో వైద్యనాథనువంటి గజ దొంగ యెన్నడు సంబాధము కలిగించుకొన' డని యతడు నగేంద్ర

సాబుతో చెప్పినపుడు 'అయియుండవచ్చు' ననినాడు. కాని గిరీశుని పిలిచి, కిటికీ కమర్చబడిన హుక్కును (కొక్కెము) చూపి, 'యిది గోడల నెక్కుట కలవాటుపడిన కాట్‌బర్గ్లర్సుపని. పొట్టిగోవిందరాము కాట్‌బర్గ్లర్. మనమొకసారి వానికడకు పోయి హడ లెత్తింతము-తమ్ము' అనినాడు.

ఇరువురును తిన్నగా 'శంకరవిలాస్' హోటలుకు వెళ్ళి, కాఫీ త్రాగి, ప్రక్కనున్న గోవిందరాముగదిలో ప్రవేశించినారు. అతడు నక్కకంటె జిత్తులమారి యని నగేంద్రుడు గిరీశునితో చెప్పినాడు. గోవిందరాము తన్ను నగేంద్రబా బడిగినప్రతిప్రశ్నకు తన కేమియు తెలియ దనియే చెప్పసాగినాడు. పదినిమిషము లిట్లు నిరర్థకముగా గడపినతరువాత నగేంద్రనాథుడు గోవిందరామును మాట్లాడించుటకు మరొక యెత్తు యెత్తినాడు.

"సరే! నీవు ప్రతిదానికి నిరుత్తరుడ వైనంతమాత్రమున నీపై నేరము లేదనుకొనుచున్నా వేమో? నేను సిటీక్రైమ్ డిపార్టుమెంటుకు చేయదలచిన రిపోర్టుయొక్క ఔట్‌లైను యిదిగో. విను. నిన్ను వైద్యనాథను మోహన్‌విల్లాగోడ నెక్కుటకై నియమించినాడు. త్రాటి నిచ్చెనను ఆగోడపై కెక్కి, కిటికీకొక్కెములకు తగిలించినది నీవే" అనుసరికి, గోవిందరాము 'చాలు. నే నాగోడ నెక్కి నానా? దబాయించకండి' అనినాడు.

"అయితే ఆగోడ అన్నావు. నీ వెరుగుదు వన్నమాటే—" గోవిందరాము తనతప్పు గ్రహించి, పెదవి కరచుకొనినాడు. నగేంద్రనాథు డిటు నటు చూచి, యొకమూలనున్న రబ్బరుజోళ్ళ నిమ్మనినాడు. గోవిందరాము గొణుగుకొనుచు వానిని దెచ్చి యిచ్చినాడు. ఆజోళ్ళ యడుగుభాగమున నంటుకొనియున్న మట్టిని చాకుతో నొకకాగిత

ముపై నుంచి, బైనోక్యులర్సుతో చూచినట్లు నటించి, నగేంద్రనాథు డు గంభీరముగ నిట్లనినాడు—

„అబద్ధ మాడిన ప్రయోజనము లేదు. నీవే యాగోడ నెక్కి నావు. నాచేతిలో తగిన సాక్ష్య మున్నది. చెప్పు. ఆనగ లెచ్చట నున్నవి?''

నగేంద్రు డిట్లు గర్జించగనే గోవిందరాము భయకంపితుడై వెల్ల దనము నొందిన ముఖముతో తల వంచుకొనినాడు. నగేంద్రనాథు డిట్లు సలహా యిచ్చినాడు—

„గోవిందరాం! విను. నేను అఫిషియల్ పోలీసును కాను. కావున, నిన్నరెస్టు చేయజాలను. కాని, రేపు ఉదయమున పోలీసువారం టుతో వచ్చి నిన్నరెస్టు చేయించగలను. నగ లెచట నున్నవో చెప్పి, పోలీసులకు సాహాయ్యపడుము. నీవు కొంచెము శిక్షకే గురి యగుదువు. లేదా? అయిదువత్సరములు తప్పదు. నాఅసిస్టెంటు, నేను తిరిగివచ్చువరకు నీతోనే యుండును.''

ఇట్లు పలికి యాడిటెక్టివు గిరీశుని కొంచెము దూరము ముందు కు తీసికొనిపోయి, చెవిలో నేమో చెప్పి, మోహన్విల్లావైపు పోయి నాడు. గోవిందరామును గదిలో నుంచి, పైనగొళ్లెము పెట్టి, తాళము వైచి, గదివెలుపల కిటికీక్రిందుగా మంచము వేసికొని శయనించినాడు. గోవిందరా మేవిధమునను తన్ను తప్పించుకొని పారిపో లేడని నిశ్చ యించుకొని, గిరీశుడు నిద్రించినాడు. అయిదేండ్ల కారాగృహవాసము జ్ఞప్తికి వచ్చినంతనే గోవిందరాముకాయము జలదరించినది. అతడు కిటికీనెక్కి క్రిందనున్న గిరీశుని జూచి, పిరికితన మొకవంక యధైర్య ము గొలిపినను, కారాగృహముమాట స్ఫురించి, గుండె దిటవు చేసి కొని, గిరీశుని మంచముపై కురికి పారిపోయినాడు. ఎంతమొద్దునిద్ర యోగాని గిరీశునకు మెలకువ రాలేదు.

అరగంటయైనపిదప గోవిందరాము పల్లావరమునుండి మదరాసు పోవు బస్సునెక్కి మౌంట్‌రోడ్డుదగ్గర దిగి, చింతాద్రిపేట ట్రాము నెక్కి గురవప్పచెట్టివీధికడ దిగిపోయి యొకయింటిలో బసచేసినాడు. అతనిహృదయ మిప్పు డొకింత తేలిక యైనది. నగేంద్రనాథుడు తన్ను పట్టుకొన లేడను ధైర్యము స్థిరపడినది. నగల నెచ్చట దాచినది తన కొక్కనికే తెలియును. తనకై వైద్యనాథనుగూడ మానముతో తిరుగు చుండునని తలంచి, యానగలలో వారికి భాగమీయక తానే యను భవించ నెంచినాడు. అతడు వీధిలోనికైన వెళ్లక కులాసాగా ఒకటి రెండునెలలు యింటిలోనే గడపుట శ్రేయస్కర మని తలంచినాడు. ఆతని దగ్గర రెండురూపాయలుమాత్రమే మిగిలియున్నవి. ఒకవంద రూపాయ లున్నచో గుమ్మము కదలి వెళ్లవలసిన యవసర ముండ దను తలంపుతో సోమసుందరచెట్టిగారు నగలలోని యొకవజ్రములు పొదిగినఉడ్డిగ తనదగ్గరనే యుంచుకొనినాడు. దానిని చోరీవస్తువులు కొను ఒకమార్వాడీచెంతకు గొనిపోయి — విక్రయింప దలచినాడు. అందమైన ఆయుడ్డిగ నష్టనంకరలుగ చేసినాడు. అయిదువందలరూపాయల విలువైన ఆయుడ్డిగకు వందరూపాయలు వచ్చునని గోవిందరాము ఆశించినాడు. నాల్గురోజులు గడచినవి. అయిదవనాటిరాత్రి యతడు మారువాడీమేడ వెనుకభాగమునవున్న గదిలో కూర్చుండినాడు. ఆగది చీకటిగ నున్నది. ఎవరో మేడమీదినుండి క్రిందికి దిగుచుండుట చూచి, అతడే యాచోరీవస్తువులను కొనువా డని తలచి, టార్చిలైటు స్విచ్ నొక్కి, యాకాంతిలో నావజ్రాభరణము నతనికి చూపినాడు.

ఆయుత్తరక్షణమున నెన్నడును గోవిందరా మెరుగని యొకచిత్రము జరిగినది. ఆతనిచేతిలోనుండి ఆయుడ్డిగ బలాత్కారముగ తీసికొనిన యాయాగంతుకుడు గోవిందరామును బరబర యీడ్చుకొని పోయి, చింతాద్రిపేట పోలీసుస్టేషనులో పారవైచి, యచ్చటి యిన్

స్పెక్టరుకు వాని నెందులకు బంధించి యుంచవలసినది చెప్పినాడు. ఆచె
ప్పినది డిటెక్టివు నగేంద్రబాబే!

నాలుగవ ప్రకరణము.

'అయిదేండ్లు'

మరుచటిదిన ముదయముననే గోవిందరాము మః
సెంట్రల్ జెయిలుకు మార్చబడినాడు. నగేంద్రనాథుడు యెట్లు మా
ర్వాడీమేడలోనికి వచ్చినాడా యని గోవిందరాము విస్మయము నొంది
నాడు. ఆతడట్లు పారిపోవుటకే నగేంద్రనాథుడు గిరీశుని కావలి
యుంచినాడు. గోవిందరాముని చింతాద్రిపేటవరకు అనుసరించి, తుద
కరెస్టు చేయించి యింటికి వెళ్ళిన నగేంద్రనాథుని గిరీశుడు కలిసికొని
నాడు. నగిన్ బాబు జరిగిన దంతయు గిరీశునకు తెలిపి "ఆనగల నెట్లు
ను వైద్యనాథను, మీనానుల కీయక మోసముచేయుటకే నిశ్చయించి
నాడు. ఈస్థితిలో నతడు అయిదేండ్లు సెంట్రలుజెయిలులోనుండుటకే
యిచ్చగించునుగాని యారహస్యము వారికి చెప్పడు" అనినాడు.

ఆతడన్నట్లే జరిగినది. గోవిందరాము కేసు విచారింపబడి అయి
దుసంవత్సరములు కఠినకారాగృహవాసశిక్ష విధింపబడినది. వైద్యనాథ
నొక స్త్రీని జెయిలులోనికి పంపినాడు. తాను గోవిందరాము చెల్లెలి నని
నటించి యామె జెయిలులో నున్నయాతనిని కలిసికొని, 'నగ లెచ్చట
దాచినా, వని యడిగినది. తన్ను వైద్యనాథను పంపినాడని చెప్పినది.
'అయిదేండ్లతరువాత మీనాను నీప్రాణములు తీయునుసుమా' యని బెద
రించినది. కాని నిర్మొగమోటముగ గోవిందరాము చెప్పుటకు నిరాకరిం
చినందున ఆమె వెడలిపోయినది.

'అయిదేండ్లపిదప మీనను- వైద్యనాథను లెట్లుందురో! తానే యప్పు డానగల నమ్మి హాయిగ ననుభవించవచ్చు' నని యాంశించినాడతడు. కాని నగేంద్రబాబు డైరీలోను- పోలీసురికార్డులలోను అయిదేండ్ల తరువాత యీకేసు మరల పరిశోధింప బడవలెనని నోట్ చేయబడినది. శిక్షానంతరము జైలుగేటులోనుండి యీవలకు రాగానే కంఠము నులిమి చంపివేయుటకు వైద్యనాథను మీనానులు దృఢముగ నిశ్చయించుకొనినారు. ఖైదీచేతనైనను ధనము మూట్లాడి పుగలదని సోమసుందరచెట్టియారు తనయత్నముల చేయసాగినారు.

ఐదవప్రకరణము.

మౌంట్‌రోడ్డు: 1[illegible]3 నెం॥ భవనము.

"A.K.మీనను, ఏజంటు అండ్ మర్చంట్" అనుబోర్డు మౌంట్‌రోడ్డులోని 1[illegible]3 నెం॥ భవనద్వారముకడ నున్నది. క్రిందిభాగములో ఈస్టర్న్ మోటారుకంపెనీ ఆఫీసున్నది. మేడమీది నాల్గుగదులును మీనను ఆఫీసు. బిజినెస్సుకై ఉపయోగింపబడుచున్నవి. మొదటివరండాలో నొక నౌకరు. వెంటనే పెద్దగది, ఆగదిలో పెద్దటేబిలు- పదికుర్చీలు- ఒకకుర్చీలో నొకఏబదివత్సరముల ప్రాయముగల అకౌంటెంటు- అతనిముందు గుట్టలుగా పడియున్న చిఠాపుస్తకములు- లక్షలకొలది రూప్యముల కూడికలు- తీసివేతలు- బుక్ కీపింగులో ఎక్స్పర్టు అవన్నియు అర్థములేని అంకెలైనను చూపరకు మాత్రము కంగారుగనే యుండును. దానిప్రక్కనున్న గదులు రెండు, విలువైన సోఫాలు. కుషను లమర్చబడిన కుర్చీలు- ఏదోగొప్ప బ్రిటిషుఫరమును తలపింపజేయును. ఒకగదిలో 'మిస్ రామోనా' కూర్చుండినది. ఆమెముందు రాయల్

పోర్టబుల్ టైపుమెషీను కలదు. ఆమెవయస్సు 18 సం॥రము లుండవ
చ్చును. ఆమె ధరించిన డ్రెస్సును బట్టి - ఆమె మీాననుకు టైపిస్టుగా
పనిచేయుచున్నదని చెప్పవచ్చునుగాని, యథార్థమునకు ఆమెనుండియే
మీానను ఆజ్ఞల గైకొని నిర్వర్తించుచు లాభమందుచుండెను.

మిస్ రామోనా పొడవరి-అందగత్తె. విశాలలోచనములు- ఆమె
చూపులు సమ్మోహనకరములు. ఆమెధరించు గౌను- చాల విలు
వైనది. అసాధారణమైన చౌర్యవృత్తిలో నెట్లో దిగినది. అఖండమైన
చాకచక్యము గల నామె-పిలైసతో చోరులపక్షము- కానిచో పోలీసు
లపక్షము వహించి ధనార్జన మొనరింప సాగినది. ఆమెయెడల మీాన
నుకు సంపూర్ణ విశ్వాసము. ఆమె ధైర్య మసమానము.

ఆనాటి ఉదయమున మీానను కారు దిగి ఆఫీసుకు సరిగా 9-30
గంటలకే వచ్చినాడు. కల్లావరం మోహన్‌విల్లాలో నగలదొంగతనము
జరిగి అయిదుసంవత్సరములు గడచినవి. మీానను ధరించిన సూట్‌కూ
డా రామోనాడ్రెస్సువలెనే చాలవిలువైనది. ఈఆఫీసు- కారు- యీా
యాడంబర మంతయు లోకమును మోసగించుటకే. అతడు రామోనా
వచ్చియున్నదని వెయిటింగురూములోని నౌకరువలన నెరింగి తిన్నగా
తనగదిలోనికి పోయి బెల్ నొక్కినాడు. బజ్‌మని రామోనాగదిలోని
గంట మోగినది. వెంటనే రామోనా యాతనిగదిలోనికివెళ్ళి కుర్చీపై
కూర్చుండినది. ఆమె యపూర్వ సౌందర్యమును తన నయనాంజలితో
గ్రోలునతనికే యుతెస కాదు యవకాశ మిచ్చినది. ఆమెవలన నత
డు వేలకొలది ఆర్జించుచుంటచే నామెపై నెన్నడును చేయివైచుటకైన
నతడు సాహసించలేదు. ఆమె యత్యంతమధురముగ సంభాషింప
సాగినది.

"మీానన్! ఈపర్యాయము సెంట్రల్‌జెయిల్ వైపు దృష్టి మర
ల్పవలెను. ఱేపే గోవిందరాము విడుదల."

“ వానిని మనమార్గమునుండి తొలగించుట సులభమే. కాని, డిటెక్టివులుకూడ మోహన్‌విల్లానుండి యపహృతములైన వజ్రాభరణముల రాబట్టుటకై గోవిందరామువిడుదలకై మనవలెనే యెదురుచూచుచుందురుగదా!” యనినాడు—

రామోనా టైపుచేయబడియున్న యొకకాగితము నతని చేతి కిచ్చి “కృష్ణమీనన్! నీవు చేయవలసిన పను లన్నియు టైపు చేసితిని, బాగుగా చదువుకొనుము. వినుము! గోవిందరాము నగల నెచ్చట నో భద్రముచేసి యున్నాడు. నగేంద్రనాథు డీమధ్య కలకత్తాకు వెళ్ళి పోయినాడని వింటిని. అతడు వచ్చియున్నచో గోవిందరామును వెన్నంటి యుండును. నీ కిచ్చిన కాగితములోని విషయములను హృదయంగమము గావించుకొనుము. అట్లు చేసినచో నగేంద్రబాబు చక్కగా వంచింపబడగలడు. ఇదిగో ధనము. తీసికొనుము” అని రెండువందల రూపాయల నొసంగినది.

మీనను ధనమును జేబునం దిడుకొని, ఆమె యిచ్చినకాగితము చదువుకొనినాడు. ఈలోపుగా ఆమె యొకసారి తనగదిలోనికి వెళ్ళి వచ్చినది. మీనను ఆకాగితములోని యంశముల జదివికొని, చించి అగ్గిపుల్ల నంటించినాడు. రామోనా మరల రాగనే మీనను మందహాస మొనరించి, “రామోనా! నీ కిట్టియప్రతిహతమైన నిశితబుద్ధి నెవరు ప్రసాదించినారు? నీ కెవ రిట్టి ప్లానులు చెప్పుచున్నారు?” అని యడిగినాడు.

“ నాకు ప్రత్యేకముగా కొంతమంది సి. ఐ. డీలు కలరు. వారు యివన్నియు చెప్పుచుందురు. తేపటియుదయమున నగలను యిచ్చుటకు గొని రమ్ము.”

“ గోవిందరాము మాట!—”

“ నిర్మానుష్యమైన ప్రదేశమున వానిని విడువుము.”

ఇట్లని రామోనా యాగదినుండి వెడలి పోయినంతనే యాదుర్మా ర్గుని పెదవులపై మందహాసము తళుక్కుమని మెరసినది. అతడిట్లు తల పోసినాడు—

“గోవిందరాముని నిర్జనప్రదేశమున విడువవలెనా! అసంభవము. ఆవంచకుని చిత్రవధ చేయుదును. అయిదు వత్సరములనుండి యతనికై వేచియున్నాను.”

అనగలు చేతి కందినపిదప రామోనాను విసర్జింపవచ్చును. ఇట్లు తలపోయుటలో హంతక చక్రవర్తియైన వైద్యనాథనుమాట యతడు మరచినాడు. ప్రక్కగదిలో రామోనా యొకలేఖ వ్రాయుచున్నది. అం దిట్లున్నది.

“డియర్ ముకుందలాల్! మనప్లాను ప్రకారమంతయు సరిగా జరుగగలదు. మీ యనుష్ఠానములు నిగూఢముగ నున్నను, రేపటియుదయ మున నత డానగలను ఆఫీసునకు తెచ్చును. వైద్యనాథను సంగతి చూ చినచో మన మార్గము—”

ఆలేఖ పూర్తి చేసి, కవరులోనుంచి, అసాబిళ్ల నంటించి రామో నా లేచినది.

ఆఱవ ప్రకరణము.

‘మద్రాస్ సెంట్రల్ జెయిల్’

మఱునాటి ఉదయమున సెంట్రల్ జెయిలుకు యేబదిగజముల దూరమున నొక చిన్న టూసీటరుకారులో నొకవ్యక్తి కూర్చుండి, తన దృష్టిని జైలుగేట్లవైపే సారించియున్నాడు. అతడు ఛద్మవేషమున నుం డుటచే నెవ్వరు నాతిసిని గుర్తింపజాలరు. నల్లని అద్దములు గల కండ్ల జోడు-టోపీ, కండువా ధరించి యతడు ప్లీడరువలె నుండెను. మీసము

లుకూడ తీసివైచుటచే ముఖమునకు క్రొత్తదన మేర్పడినది. సరిగా 9-30 కు జైలుగేట్లనుండి ముగ్గు రీవలకు వచ్చిరి. వారు ముగ్గురును, ఆరోజున విడుదలయైన ఖైదీలు. వారిని చూచి, కారులో కూర్చుండి యున్న మీనన్ను క్రిందకుదిగి, యాముగ్గురిని సమీపించి « పలందూరు గోవిందరా మెవరు?'' అని యడిగినాడు.

« నేనే '' యని గోవిందరాము ముందుకు వచ్చినాడు. అతని ప్రక్క నున్నఖైదీ గోవిందరాముతో « బలే ! ఏదో మంచిబేరమే. కొంచెము విస్కీయైన త్రాగుదము. సొమ్మైన గుంజు'' మనినాడు.

« నీతో ఒక గొప్ప పని యున్నది. ఒక పెద్దమనుష్యుడు నిన్ను కలిసికొని వందరూపాయల నిచ్చి రమ్మనినాడు. నాతో నీవు తిరువత్తి యూరు రావలయును. ''

గోవిందరాము ఆలోచించినాడు. ' ఇది మోసము కాదు. వంద రూపాయ లున్నచో ప్రస్తుతము కొన్నాళ్లు పని జరుగును. తరువాత దారి యున్నది కదా !'

«సరే,ముందుగా వందరూపాయల ని''మ్మనినాడు గోవిందరాము.

« ముందీయను. కారులో కూర్చుండిన వెంటనే ఏబదిరూపాయల నిచ్చెదను. పని ముగిసినంతనే మిగిలిన యేబదిరూపాయలును యిచ్చెదను. అప్పుడు నీవు అరేబియా సముద్ర మధ్యమునకు పోయినను సరే లేక, ఎవరెస్టు పర్వతశిఖర మెక్కి క్రిందకు దుముకినను సరే!''

స్నేహితులను వీడ్కొని గోవిందరాము కారులో కూర్చుండినంతనే మీనను అయిదు పదిరూపాయలనోట్లనతని కిచ్చినాడు. జిత్తులమారియైన గోవిందరాము అక్కజ మొందెను. అప్పుడే మీనను జేబునున్న నోట్లన్నియు నపహరింప తలంచి, నిర్జనమైనచోట కారు నొకసారి యాపుమని క్రిందకు దిగి, చిన్నరాతిని చేబూని శిరముపై కొట్టి యాసొమ్మంతయు దొంగిలించుట యుక్త మని తలంచినాడు.

కారు నతడొకటి రెండుసార్లు ఆపుమని యడిగినను మీనను కారు నాపలేదు. తనవ్యూహము సక్రమముగా పన్నబడి- యాచరణలోనికి వచ్చుట యతని కానందదాయకముగానుండెను.

కాని, ఆకారు వెనుకనే మోటారుసైకిలుపై నొకపొడవరియైన మనుజుడు- నల్లనిసూట్ ధరించి, సులోచనములు, గడ్డము- శిక్కు-వలె తయారై వెంటాడెను. ఉదయమునుండియు మీననుచర్య నతడు కనిపెట్టుచునే యుండెను. ముందు మోటారుకారు- వెనుక మోటారుసైకిలు మహావేగమున పోసాగినవి.

ఏడవప్రకరణము.

„అలిమేలుపాలం"

డిటెక్టివు నగేంద్రనాథుడు జైలుకనతిదూరమున నున్న యొక మేడపైయంతస్తున నిలిచి జరిగినదంతయు చూచినాడు. గోవిందరామునకు జైలుఅధికారులు వెళ్లునపుడు కొంతసూచన లిచ్చి, యెక్కడకు పోయినను పగే పొమ్మనినారు. అతడు కారులో నెవరితోనో యిట్లు వెళ్లునని డిటెక్టివు తలంపలేదు. జైలుఅధికారులతో తాను ముందుగా వారిని పోవలెనని చెప్పినాడు. అందుచే, గిరీశుని సెంట్రల్ స్టేషను ప్లాట్ఫారముపై నుండ నియమించి, చేయవలసిన దంతయు చెప్పినాడు. కాని కారులో గోవిందరాము కూర్చుండుట చూచినంతనే నగేంద్రబాబు తన ప్లాను మార్చవలసి వచ్చెను. కనుమూసి తెరచునంతలో సెంట్రల్ స్టేషనుకు పోయి గిరీశుని పిలిచి మీననున్న టూసీటరుకారును చూపి జాగ్రగా వెంబడించుము. కారులో గోవిందరాము- మారువేషములో మీనను ఉన్నారు. వారివెనుక వైద్యనాథను మోటారుసైకిలు నెక్కి వెళ్లుచున్నాడు.నీవు వారిని వెంబడించుము. వైద్యనాథనుకడ నెప్పుడు రివా

ల్ప రుండును. నాకారును వారు సులువుగా గుర్తింపగలరు. అందుచే నేను రాను. నీ కపాయము తటస్థించునెడల వెంటనే టెలిఫోను చేయుము'' అనినాడు.

మరునిమిషమున గిరీశుడు మీానను కారునకు నూరుగజములదూరమునుండి మోటారుసైకిలుపై బయలుదేరినాడు. ముందు గ్రద్దలు- వెనుక రాబందు.

మీానను వెనుదిరిగి చూచినాడు- పోలీసులు గాక, తనవెంట హంతకుడు వైద్యనాథను వచ్చుచుండుట చూచినాడు. తనకు రామానాయిచ్చినప్లానుప్రకారము పోవుటయేగాని, సుంతయైన యాలోచన లేదు. వైద్యనాథను తన్ను వెంబడించినది సి. ఐ. డీలకు సంబధించిన యువకుడే యని గుర్తించినాడు. గోవిందరామునుండి నగలరహస్యమును మీానను తెలిసికొన్నపిదప తనప్లాను నాచరణలో పెట్టవచ్చునని తలంచి వైద్యనాథను ముందుగా గిరీశునిపని పట్టుటకు నిశ్చయించి, సైకిలు మెల్లగా నడుపసాగినాడు. మీానను కారు దృష్టిపథమునుండి దాటిపోయినది. గిరీశుడుకూడ తనస్పీడు తగ్గించి, ఏదో యుపాయము ఘటిల్లజేయుటకు వైద్యనాథ నూహించుచున్నాడని గ్రహించినాడు. క్రికెట్టాటలో నత డసాధారణప్రజ్ఞ కలవరచుకొని యుండెను. చిన్నగుట్ట నెక్కినూరుగజములదూరములో రోడ్డుకడ్డముగ నొకత్రాడును చూచెను. రోడ్డుప్రక్క పొదలలో సైకిలు నుంచి, రివాల్వరుతో వైద్యనాథను పొంచియున్నాడని, ఆత్రాడును లాగి తన్ను సైకిలుపైనుండి పడద్రోయుటకై యత డట్లొనరించినాడని గ్రహించి, గిరీశుడు మహావేగముతో నాత్రాడును సమీాపించి, మూడుగజములదూరములో బ్రేకును నొక్కునరికి, సైకిలు త్రాడును దాటి రెండుఅడుగు లావలకు దుమికినది. వెంటనే చేతిలోనున్న లాఠీకర్రను దీసికొని, పొదప్రక్కనుండి యీావలకు వచ్చిన

వైద్యనాథునిశిరస్సుపై గిరీశుడు శక్తికొలది నొకటి కొట్టినాడు. తత్ఫలముగ వైద్యనాథను స్మృతివిహీనుడై క్రిందబడిపోయినాడు. గిరీశుడు అతని నాపొదలలోని కీడ్చినాడు.

వైద్యనాథునిమోటారుసైకిలులోని పెట్రోలియంతీసి వైచియామెషీను తాత్కాలికముగ పనిచేయకుండు నటుల ఒకమర పాడు చేసి, మరల మీనను కారును వెంబడించినాడు. మీనను కారు శరవేగమున నడుపుచు గోవిందరాము నేత్రములందు ప్రతిఫలించుచున్న భయమును కనిపెట్టినాడు. గోవిందరాము తనప్లాను సాగనందున కర్తవ్యవిమూఢుడై యుండెను.

కారు మదరాసు తిరువత్తియూరుల మధ్యనున్న నిర్జనస్థలమును సమీపించినది. దాని నలిమేలు పొల మందురు. రోడ్డుకు ప్రక్కనున్న దాపొలము. పొలమును పేరేగాని ఏమియు పండని బీడుభూమి యగుట నెవ్వరు దాని జోలికి పోకుండిరి. మళుపు తిరుగుసరికి, గోవిందరాము మఱొక టూసీటరుకారు చూచినాడు. ఆకారునెంబరు యీకారునెంబరు ఒకటే. అందులో నిరువు రున్నారు. ఒకడు మీనను ధరించిన సూట్ రంగును పోలిన సూట్నే ధరించి, సులోచనములు పెట్టుకొని యున్నాడు. రెండవవాడు సన్నముగా నున్నాడు. కొంచెము పొట్టి. గోవిందరాము తలకు పాగా చుట్టుకొనియున్నాడు. ఆకారుయింజను స్టార్టయినది. ఆకారులోని రెండవవాడుకూడ గోవిందరామువలె తలపాగా ధరించినాడు. మీనను కారు నలిమేలుపొలములోనికి నడిపి, గడ్డిమేటి చాటున నాపినాడు. రెండవకారు వెడలిపోయినది. గిరీశుని మోటారు సైకిలు ఆరెండవకారును వెంబడించి పోయినది. మీనను తన యుపాయము కొనసాగినందులకు సంతసించినాడే కాని, గిరీశుడు వైద్యనాథను నొకచో పడకొట్టి తానే వెంబడించినాడని యెరుగడు. మీనను గోవిందరామును కారునుండి యీవలకు యీడ్చి, వీపుపై నొకగుద్దు గుద్ది "[illegible]" అనినాడు.

ఎనిమిదవ ప్రకరణము.

మారణయంత్రము.

కృష్ణమీనను కారునుండి గోవిందరామును క్రిందకీడ్చి నాలుగు తన్ని నోటగుడ్డ కుక్కి, కరచరణములు బంధించి, తన ఛద్మవేషము తొలగించుసరికి గోవిందరాము నిర్విణ్ణుడాయెను. అతనిని గుర్తించి "నీవా" యనెను.

"అవును, నేనే రా కుక్కా! చెప్పు-ఆనగల నెచ్చట దాచి నావో చెప్పుము." అని నోటిలోనుంచిన గుడ్డను తొలగించినాడు—

"మిత్రమా! మీనన్! ఆనాటిరాత్రి తొందరలో నాప్రదేశ మున నానవాలుగా నేమియు నుంచుటకు వీలు లేకపోయినది. నేను మీకొరకేగదా బయలుదేరితిని. ఎందులకు నన్ను బాధ పెట్టెదవు? రమ్ము. నన్ను గొనిపొమ్ము. నీ కాచోటు చూపించెదను."

"మరచిపోయినావా? నీవు నాతో వచ్చుటకు వీలు లేదు. చెప్పు, నేనే వెళ్ళి త్రవ్వి తెచ్చెదను. నగ లున్నచో తిరిగి వచ్చి, నిన్ను బంధవిముక్తుని గావింతును. లేనిచో రాను."

ఇట్లని మీనను మరల నతని నోట గుడ్డలను జొనిపి, సాచి చెంపపై కొట్టి, జోడుతో నతని చేతులపై నిలిచి త్రొక్కి, యెంతో బాధ కలిగించినాడు. గోవిందరాము నగలను తానే యనుభవింపదలచి, జైలు గేటుదగ్గరనే బోనులో బడినాడు. తాను వంచింపదలచిన శత్రువు చేతిలో ముందు తానే చిక్కుకొనినాడు.

"దాహాము—చెప్పెదను" అనినాడు.

ఆగుడ్డను తొలగించి, చెంపపై నొకటి కొట్టి "చెప్పురా పందీ!" అనినాడు మీనను.

గోవిందరాము అబద్ధము చెప్పినాడు. మరల గుడ్డను కుక్కి,

మీనన నొక బలమైన తాడును దీసికొని యాపొలములోనున్న యొక చెట్టు పైకొమ్మకుకట్టి, క్రింద నచ్చటి పాకలోనున్న యొకరాతిని మెల్ల గా దొర్లించుకొని వచ్చినాడు. ఎట్లైనను నగల రహస్య మెఱింగి, యతనిం జంపి, రామోనాను, వైద్యనాథనును మోసగించుటకే కృత నిశ్చయుడైన. మీనను-గోవిందరాము నీడ్చుకొని వచ్చి, తా నేర్పరచిన యురి నతని కంఠమునకు దగిలించి, ' చెప్పు ' మని, నోటనున్న గుడ్డను తొలగించెను. చేయునది లేక ప్రాణముల పైగల తీపిచే, నగలను దాచిన చోటును గూర్చి యంతకు మున్ను చెప్పిన దానిని కొంచెము దిద్ది చెప్పినాడు.

మీనను " నిజమైనచో తిరిగి వచ్చి నీకు విముక్తి కలిగింతును. లేనిచో రాను" అని మఱల నోటగుడ్డను జొనిపి, గోవిందరాము పాద ములక్రింద నున్న శిలను ప్రక్కగా దొర్లించి, తన కారు నెక్కి వెడలి పోయినాడు. గోవిందరా మాయురిలో చిక్కుకొని యూపిరి సలుపక కొట్టుకొన సాగినాడు.

ఆసమయమున నొక చిన్న ఆకుపచ్చరంగు విమానము పైన యెగురుచున్న విషయమును మాత్రము మీనను గమనించ లేదు.

తొమ్మిదవ ప్రకరణము.

" గిరీశుని గమ్మత్తు. "

గిరీశుడు-, పాపము ఆ రెండవ కారునే యనుసరించి తిన్నగా వెళ్ళి నాడు. తిరువత్తియూరు చేరినపిదప కా రొక యింటికడ నాగినది. అం దుండి యిరువురు క్రిందికి దిగినారు. వారిని చూచి, గిరీశుడు దిగ్భ్రాం తుడైనాడు. ఆ కారులోనివారు మీనను గాని, గోవిందరాము కాని

కారు. తా నట్లు సుళువుగా వంచింపబడుట యతనికే కర మాశ్చర్యము కలిగించెను. అతని హృదయమున నెన్నో యాలోచనలు పరుగెత్తినవి. వెంటనే గిరీశుడు కర్తవ్యము నిశ్చయించుకొని జేబులోని పిస్తోలును సరిచూచికొని ముందుకు పోయినాడు.

తమకార్యము నెరవేరినందున నానందభరితాంతరంగులైన యా యిర్వురును ఆయింటిలోనికి పోయి బల్లకడ కూర్చుండి బీరు త్రాగినారు. సిగరెట్లు నప్పుడే యంటించినారు. ఒకడు కరుణాకరన్. రెండవవాడు వేంకటరామ్. ఇరువురును తత్కార్యాచరణమునకై కృష్ణస్వామిచే నియోగింపబడినారు. గిరీశుడు తిన్నగా వెళ్ళి ఆయింటితలుపు తట్టినాడు. ఒకవేళ నాయిర్వురకు తా నెవరో తెలిసియున్నచో గిరీశుడుగనే వ్యవహరించవచ్చును. లేనిచో తాను మోసగించి, పొదలలో పిడిచివచ్చిన హంతకుడు వైద్యనాథను యనుచరునిగ నటింపవచ్చునని భావించినాడు.

లోపల నున్న వేంకటరాము కరుణాకరన్‌ను చూచి “ ఎవరది? డిటెక్టివు కాదుగదా! ” యనినాడు—

“ కాదు— ”

“ అట్లయిన నాహంతకుడు వైద్యనాథను ననుచరు డేమో ” యని వేంకటరామ్ భయాతిరేకమున వణకినాడు గిరీశుడు మరల తలుపు తట్టగా, కరుణాకరన్ “ భయ మేమి? మన మిర్వుర మున్నారముగదా! తలుపు తెరువు” మనినాడు.

వేంకటరాం మెల్లగా తలుపు తెరచినాడు. కరుణాకరన్ చేతిలో చిన్నతుపాకి యుండుట గిరీశుడు చూచి “ హల్లో! డియర్ ఫ్రెండ్ ” అని లోన నడుగునైచినాడు. కరుణాకరన్ ! “ తుపాకి చూచితివా! జాగ్రత! ఎవరికొరకు వచ్చినావు? ” వని యడిగినాడు —

“ మీకొరకే! ”

“ మాకా? నీ కేమి పని? ”

" కులాసాగా కాలక్షేపము చేయుటకై, అతని పనిమీద వచ్చినాను."

" ఎవరిపనిమీద?"

" మనమిత్రుడు వైద్యనాథను పనిమీద."

వేంకటరాము వదనము వెల్లదనము నొందినది. కరుణాకరన్ కూడ భయకంపితుడు గాకపోలేదు. ఇది గిరీశుడు గమనింపకను పోలేదు. కరుణాకరన్ చేతిలోని చిన్నతుపాకి వణకుచుండుట చూచి గిరీశునకు నవ్వు వచ్చినది. కొంపతీసి తన్నే పేల్చుకొనడుగదా!

" మిత్రులారా! ఒకసిగరెట్టు కాల్చుకొనుటకు మీకభ్యంతరముండదని తలచెదను."

వేంకటరాం సిగరెట్టును గిరీశునినోట నుంచి, యంటించినాడు. ఎట్లైన వారిని గమ్మత్తు చేయనెంచి, గిరీశుడు సమయమునకై వేచియుండ సాగినాడు. వేంకటరాం " ఎందులకు వచ్చినా?" వని యడిగినాడు— గిరీశు డిట్లు బదులుపలికినాడు.

" నా కంతయు తెలియును."

" ఏమి తెలియును." అనినాడు కరుణాకరన్.

" బిగ్గరగా సంభాషించకుము. అదుగో పోలీసు, విన్నచో కొంపమునుగును—"

గిరీశు డిట్లనినంతనే ఆయుధపురుష నాపాక కిటికీనుండి చూచునంతలో తటాలున జేబులోని రివాల్వరును దీసి హామ్మని పేల్చినాడు. పిరికివాడైన కరుణాకరన్ చేతిలోని తుపాకి క్రింద పడిపోయినది. అతడు వణక సాగినాడు. గిరీశుడు " దుర్మిత్రులారా! పొండు. ఆగోడదగ్గర అనుముఖములు గోడవైపు-చేతు లెత్తుడు." అనినాడు. వా రట్లే చేయగా గిరీశుడు వేంకటరాము జేబులోని రివాల్వరు తీసి. " చెప్పుడు. మీ రాడిన నాటకము గొప్ప యద్భుతమే?" యని ప్రశ్నించినాడు.

వారు బదులుపలుకనందున గిరీసు డిట్లనినాడు—

" వేంకటరాం! కరుణాకరన్! మీరియిర్వురునుకూడ సోమసుందరచెట్టియారు తాలూకు వజ్రముల నగలనుగూర్చి యెరుగుదురు-వినుడు-ఆచోరీ సందర్భములో గోవిందరాము అనువాడు శిక్ష ననుభవించి, నేడే సెంట్రల్ జెయిలునుండి విడుదల నొందినాడు. ఆచోరీలో కృష్ణమీనను కూడ భాగస్వామి. అతడే నేటి యుదయమున గోవిందరామును జైలు గేటుదగ్గర కలిసికొని కారులో నెక్కించుకొనినాడు— మీరు మీనను నెరుగుదురా? "

" ఎరుగుదుము."

" మీనను కారుతో నెచ్చట ఆగిపోయినాడు?"

" మాకు తెలియదు."

" తెలియదా?" యని గిరీసుడు రివాల్వరు పేల్చినాడు.తోటా సరిగా వేంకటరాము చెవిప్రక్కనుండి పోయి గోడకు తగిలినది. కరుణాకరన్ "ఆగుము. నీ కేమి కావలెనో యడుగుము. చెప్పెద" మనినాడు.

" అంతయు చెప్పవలె" నని గిరీసుడు గర్జించినాడు—

కరుణాకరన్ జరిగిన దంతయు చెప్పినాడు. వారి వలన నిం కేమియు విశేషము తెలియదని గ్రహించి. గిరీసుడు "మిత్రులారా! మీకొక చిన్న సలహా నిచ్చెదను. ఆగోవిందరాము నీపరికి మీనను హత్యగావించి యుండును. మీ రిక్కడనే యున్నచో నాహత్యాపరాధము మీపై నారోపింపబడవచ్చును. ఆ కారు యొక్క నెంబరు ప్లేటును తీసివైచి, యెచ్చటికైన పొండు. ఒక గంటకు పూర్వమే వైద్యనాథను శిరస్సుపై కర్రతో కొట్టి స్మృతిహీనుని గావించినాను."

" ఏమి! వైద్యనాథననా?" యని వారు విస్మితులై యడిగినారు.

" అవును. వానినే-నేను-డిటెక్టివు నగేంద్రబాబు అసిస్టెంటును-నాపేరు గిరీసుడు. తెలిసినదా?" యని యాతడు మందహాసము జేసి

విద్యుల్లతవలె ఆయింటినుండి వెడలిపోయినాడు. తిరువత్తియూరు పోలీసుస్టేషనుకు బోయి యటనుండి నగేంద్రబాబుకు టెలిఫోనులో జరిగిన దంతయు చెప్పినాడు. అతడు విని "బలే! మంచిపని చేసితివి. నీవు వెంటనే యింటికి రమ్ము. నేను పోలీసు సార్జెంటును—యిర్వురు పోలీసులను ఆపాలముకడ కిప్పుడే పంపుదు" ననినాడు.

గిరీశుడు కొంచెము కాఫీ త్రాగి, మోటారుసైకిలుపై బయలుదేరి అలిమేలుపాలము దగ్గరకు వచ్చుసరికి సార్జెంటు—యిర్వురు పోలీసులు కన్పించినారు. "ఏమైన శవము—గోవిందరాము అను ఖైదీది కాన్పించినదా?" యని గిరీశుడు ప్రశ్నింప, సార్జెంటు "లేదు." అనినాడు. వారు ఉరిత్రాడు—ప్రక్కనున్న శిల- చూచినారు. మీన నెక్కిన కారు ఆనవాళ్లన్నియు తెలిపి, తిన్నగా వాషరుమన్‌పేట పోలీసుస్టేషను చేరి మరల టెలిఫోనులో నగేంద్రబాబుకు ఆవిషయము రిపోర్టు చేసినాడు.

పదియవ ప్రకరణము.

విముక్తి.

గోవిందరాము నట్లు నిర్దయుడై హింసించి, ఆరులక్షల రూపాయల నగలను తానే యనుభవింప నిశ్చయించుకొనిన కృష్ణమీనను దురాశ యాతనిలోని స్వల్పవివేకమును నశింపజేసినది. తన చర్యల నన్నిటిని వేయియడుగుల యెత్తుననే యెగురుచున్న ఆకుపచ్చవిమానము నుండి యొకవ్యక్తి చూచుచున్నాడని గ్రహింపజాలక తనదారిని తానేగినాడు. ఆవిమానములో నున్నది- అనంత నారాయణయ్యరు. స్నేహితులతనిని అనంతా అని పిలుచుచుందురు. మహా సాహసుడతడు.

బందిపోటుదొంగలుకూడ నతనికి సాటికారనియు, నెల్లో - యొక గొప్ప పేరు మదరాసు రాజధాని యందంతటను వ్యాపించియున్నది. అతడు చోరాగ్రేసరుడో లేక, పెద్దమనుష్యుడో నిర్ధరించుట నగేంద్రబాబుకే యశక్యముగ నున్నది. అతని నైదారుసార్లు నగేంద్రబాబు కలిసికొనక పోలేదుగాని వైద్యనాథన్, మీనన్, గోవిందరాముల కతడు కేవల మపరిచితుడు. అతని కా చౌర్యముతో సంబంధ ముండునని వారు కలనైన నూహింపజాలరు.

అతని బల మనుపమానము. సింహసమానమైన పౌరుషముతో నాపాడవరియైన అనంతనారాయణ- చూచుటకే భయంకరముగ నుండును. ఆవిమానము నతని యసిస్టెంటు చంద్రశేఖర్ నడుపుచున్నాడు. అనంతనారాయణవలెనే యా శేఖర్ యను యువకుడును బలాఢ్యుడు- అసాధారణ ధైర్యము కలవాడు.

కృష్ణమీనను కారు నెక్కి వెడలి పోయినంతనే అనంతనారాయణ "శేఖర్! మెల్లగా, ఆపొలములోనే విమానమును క్రిందకు దింపు" మనినాడు. విమానము మెల్లగా క్రిందను దిగినది. అనంతనారాయణ తిన్నగా - గడ్డిమేటి ప్రక్క వృక్షమునకు ఉరితీయబడిన గోవిందరామును చూచి, "బలే! మీననుగారికి నగలరహస్యము చెప్పినందులకు మంచి బహుమానమే" యని, శిలను అతని కాళ్లదగ్గరగా త్రోసి నోటిలోని గుడ్డను తొలగించినాడు. తాడుముడి కొంచెము విప్పినాడు.

"మీననుకు నగల రహస్యము చెప్పినావా?"

"ఆఁ! చెప్పినాను."

"అహహాహా హాహాహా" యని పలికి .. గోవిందరాము! ఆనగలను మనము తీసికొందము! - ఒకప్రక్క నగేంద్రబాబు, పోలీసులు — మరొక వంక గిరీశుడు, సార్జెంట్లు — ఇంకొక దిశను సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీనివాసన్ — కాక హంతక చక్రవర్తులు వైద్యనాథన్ .. మీనన్ -

వీరందరి కన్నులలో కారము చల్లి యానగలను మనము తీసికొందమా?"

"తీసికొందము."

"సరే. రా! మోసము చేసితివా - మీానసువలె ఉరి తీయను-ముక్కలుముక్కలుగ కోసి వైచెదను. తెలిసినదా" యని అనంతనారాయణ, గోవిందరామును క్రిందకు దింపి, విమానములో నెక్కు మనినాడు.

ఇరువురు కూర్చుండినంతనే శేఖర్ యింజిన్ స్టార్టు చేసినాడు. అనంతనారాయణ ఆనాటియుదయమున జైలుగేటుదగ్గరనుండి యంతయు చూచుచునే యున్నాడు. వైద్యనాథనును గిరీశుడు తలపై కొట్టుట, మీానను అసిస్టెంటులచే గిరీశుడు మోసగింపబడుట - విమానము మీాదినుండి వైద్యనాథను ఏమిచేయుచున్నది చూచినాడు. అతడు మోటారుపై కీలు నిరుపయోగమైనదని గ్రహించి, ప్రక్కనున్న పొదలలోనికి దిగి, రోడ్డుపై నిలచినాడు.

ఇంతలో టాక్సీకా రొకటి రాగా, అతని నాపి, క్రిందకు దింపి, సాచి కర్రతో నతని శిరముపై కొట్టి యాకారు నెక్కి మదరాసువైపు పోయినాడు — అనంతనారాయణ కాకార్య మత్యధికమైన కోపము కలిగించినది.

"దీని కిప్పుడే ప్రాయశ్చిత్తము చేయుదు" నని యతడు తల పంకించినాడు.

పదునొకండవ ప్రకరణము.

విషము.

గోవిందరామునకు విమానము నెక్కుట కదే మొదటి పర్యాయము. [illegible]

పదలో పడినాడు. విమానమును శేఖరు నడుప సాగినాడు. అతనికి కొన్ని సలహాల నిచ్చి, అనంతనారాయణ, గోవిందరాము దగ్గరకు వచ్చి " నీ వస్త్రముల పరిశోధింప నిమ్ము " అనినాడు. తనకంటె నత్యధిక బలసమన్వితు డగుటచే గోవిందరాము అతని యాజ్ఞానుసారముగ పరిశోధన చేయ నిచ్చినాడు. ఆతని జేబులో నయిదు పదిరూపాయలనోట్లున్నవి. అవి మీననుచే నీయబడినవి. ఒకనోటు వెనుక " పాలలో నీరు కలిపి రెండు ఔన్సుల కాఫీ చేయు" మని వ్రాయబడియున్నది. దాని యర్థము నెంతప్రయత్నించినను అనంతనారాయణకు బోధ పడలేదు. రెండు ఔన్సు లను మాటలో-రెండు అన్న దేదో సంజ్ఞయై యుండవలెను. అతని కాలోచన ముగియ లేదు. ఇంతలో శేఖర్ పిలిచి, అయిదుమైళ్ల వెనుక నున్నాడు మనకు మీనను. అతడు మదరాసు వైపే వచ్చుచున్నా" డని చెప్పినాడు.

" అతని వైపొక కన్నుంచుము. విమానము పల్లావరమువైపే పోనిమ్ము. గ్రద్ద లన్నియు నచ్చటికే చేరగలవు."

గోవిందరాము నగ లున్నచోటును మీననుకు చెప్పియుండెనని అనంతనారాయణ స్థిరపరచుకొనినాడు. పగలు ఆప్రదేశమును వెదకనతడు సాహసించక చీకటిపడువరకు నాప్రాంతముననే యెచటనో వేచియుండుననని యూహించినాడు. శేఖర్ మరల పిలిచినాడు. విమానము పల్లావరమును సమీపించినది. " మీనను కారు హోటలుదగ్గర ఆగినది. అతడు హోటలులోనికి వెళ్ళినాడు. అడుగో! మోటారుసైకిలు నెక్కి మరొక డచ్చటికే వచ్చుచున్నాడు. అతడు వైద్యనాథ నేమో" అని శేఖర్ అనంతనారాయణతో చప్పినాడు. భూతద్దములతో జూచి " ఆదుర్మార్గుడే! దారిని పోవుమోటారు డ్రైవరును కొట్టి కారు సంగ్రహించినట్లే, మరొకనినుండి మోటారు సైకిలును సంపాదించి యుండును. " శేఖర్! విమానమును చెరువు గట్టునయున్న మైదానములో

దింపు" మని కేకవేసి, జేబునుండి అనంతనారాయణ యొక సీసా తీసి నాడు. బలాత్కారముగ గోవిందరాము నోరు పెకలింపజేసి యాసీసా లోని పానీయము నతనినోటిలో పోసినాడు. తాగి "విషము బాబో!" యని యతడు బిగ్గరగా నేడువసాగినాడు.

" నోరు మూయుము. ఆవిషమునకు విరుగుడు యీసీసాలో నున్నది. నీ కింక పండ్రెండు గంటలు మాత్రమే ఆయుర్దాయ మున్నది. నగ లున్నచోటును చూపితివా - యీవిరుగుడున్న సీసా ప్రజంటు చేయుదును, లేదా నీకు మరణమే బహుమానము."

" నిజ మేనా?" యని బిక్కమొగముతో నడిగినాడు గోవింద రాము. విమానము క్రిందకు దిగినది. ముప్వురును యీవలకు వచ్చి నారు. గోవిందరాము యెట్లును అనంతనారాయణుని విడిచి పారిపోలేని స్థితిలో నిరుకుకొనినాడు.

పంద్రెండవ ప్రకరణము.

నగేంద్రబాబు.

అయిదు సంవత్సరములకు పూర్వము జరిగిన యాచౌర్యమును గూర్చిన వివరములన్నియు విఖ్యాత నిరూపకుడైన నగేంద్రనాథుని చిత్రఫలకమున చిత్రింపబడియే యున్నది. గిరీశుడు తిరువత్తియూరు స్టేషనులో పట్టుబడుట నగేంద్రనాథునకు విస్మయము కలిగించినది. గోవిందరాము నెట్లును విమానను చంపడని— తనకు నగలు చే జిక్కు నంతవరకైన చంపడని తెలియును. ఆనగలు మోహన్‌విల్లా సమీప మున నున్న యడవిలోనే యెచ్చటనో గోవిందరాము భద్రము చేసి యుంచెననుట నిజము. వాని నతడు మదరాసునకు తనతో గొనిపోలేదు.

గిరీశుడు తిరువత్తియూరునుండి టెలిఫోను చేయగనే నగేంద్రనాథుడు తన 'హిల్ మన్' కారులో పల్లావరమునకు బయలుదేరినాడు.

హోటలుదగ్గర మీనను కారు నతడు కనిపెట్టినాడు. వైద్యనాథునరాక కూడ చూచినాడు. అయిదునిమిషములైన పిదప నగేంద్రనాథుని దృష్టిని విమానధ్వని యాకర్షించినది. ఆకుపచ్చని విమానము చూచి, తన జేబులోని దుర్భిణీయంత్రముతో చూచినాడు.

" ఓమైగాడ్! అనంతనారాయణ! " అను మాటలు విస్మయపరీతచేతస్కుడైన నగేంద్రబాబు నోటినుండి వెలువడినవి. అతని తాను బాగుగా నెరుగును-గజదొంగ-పోలీసుల కెన్నడు చిక్కలేదు. అతనికి కూడ సోమసుందరశెట్టియారు వజ్రాభరణములు కావలసివచ్చెనా యని నిరూపకు డనుమానించినాడు. వైద్యనాథను, మీనను లిద్దరును అనంతనారాయణముందు చంటిపిల్లలవంటివారు. వెంటనే యతడు పోలీసుస్టేషనులోనికి పోయి, పూనమల్లి హైరోడ్డులో ఉన్న తన యింటికి టెలిఫోను చేసినాడు. దుర్గాదేవి బదులుపలికినది. "గిరీశుడు మరల టెలిఫోనులో పిలిచినంతనే పల్లావరమునకు రమ్మనుము" అని ఆమెకు చెప్పి, తాను మరల కారులోనే కూర్చుండినాడు—

విమానము క్రిందికి దిగి ముగ్గురు యీవలకు వచ్చినంతనే కారును ముందుకు పోనిచ్చి, దుర్భిణీ యంత్రముతో చూచి, గోవిందరామును గుర్తించినాడు. శేఖరు మరల విమానము నెక్కి ఆకసమున కెగిరి వెడలిపోయినాడు. గోవిందరామును తీసికొని అనంతనారాయణ ముందుకు బయలుదేరి, తన దగ్గరనున్న దుర్భిణీయంత్రముతో నగేంద్రనాథుని వైపుచూచినాడు.

అతడు తన్ను గుర్తించు నేమోయని, నగేంద్రనాథుడు మరల కారును వెనుకకు త్రిప్పి " సాధారణమైన యీదొంగతనము భయంకరమైన సంగ్రామముగా పరిణమించ నున్నది. గిరీశుడు వచ్చినచో

బాగుండు" నని తలంచినాడు. ఇంతమందిని యొల్లైన జోనులో త్రోయ వలెనని నిశ్చయించుకొని. ఏొకయుపాయము తట్టగా వెడలినాడు. అతడు సోమసుందర చెట్టియారును కలిసికొని గిరీశున కివ్వుమని యొకచీటి నిచ్చినాడు. పిదప నతడు కారు నెక్కి యీవలకు వచ్చి, శెట్టియారు గారి పనిపై కేవల మాధారపడియుండక యేదో కపటనాటకము నాడుటకే నిశ్చయించియున్నాడని గ్రహించినాడు. గిరీశుడురాగానే యతనిని మోహనవిల్లాకు పంపి, సోమసుందర చెట్టియారు చర్యల కనిపెట్టుటకు పావనలయునని యెంచినాడు. సోమసుందర చెట్టియారును గూర్చి నగేంద్రనాథుడు తలంచినట్లే యైనది.

చెట్టియారు, నగేంద్రబాబు వెడలిపోయి నంతనే యొకవరు తెరచి. గిరీశునకు వ్రాయించియున్న చీటి చదివి, కోపోద్రిక్తుడై " ఈదరిద్రపు నాథవనముకెంత నూండి ఏమిజరుగునో చూచుటకా నియమింపబడితి! నా స్థానము లన్నియు భంగపడుటకా!" యని తలపోసి యాచీటి చింపి వైచినాడు. ఇండియన్ యినూస్యూరెన్సు కంపెనీ నుండి ఆరులక్షల రూపాయాలను పుచ్చుకొనుటయే గాక తన యాభరణముల చే జిక్కించుకొనుటకును నాకు దొంగిలనే లేదని కంపెనీకి తెలుపుటకును సంకల్పించుకొనియున్న సోమసుందర చెట్టియారు తన భవనపరిధాన ద్వారమునందలి పరిశోధకులని మనుష్యుల నేర్పరచి, యారాత్రి జరుగనున్నది ముందే యూహించినాడు. అందుచే నగేంద్రనాథుడుగాని, గిరీశుడుగాని తన మార్గములో నుండరాదని చెట్టియారు కాంక్షించినాడు. పరిశోధకుడు నగేంద్రనాథుడు మాత్రము పరిస్థితులన్నియు నూహించి, యానాటిరాత్రి జరుగనున్న భయంకరసమరమునకు సంసిద్ధుడై, కారును పోలీసుస్టేషను కడనే యుంచి, యొందులకో మోహనవిల్లా ప్రక్కనున్న యాపీసులోనికి వెళ్లినాడు.

పదుమూడవ ప్రకరణము.

మృత్యుగహ్వరము.

ఆరాత్రి ఎనిమిదిగంటలకు అనంతనారాయణ విజయము తనదే యను దృఢవిశ్వాసముతో గోవిందరాముతో గలిసి యాచీకటిలో మోహనవిల్లా ప్రక్కనున్న యడవిలో కూర్చుండినాడు. అడవి యనిన-చెట్లు మహోన్నతములై యంధకారచ్ఛాయల సాంద్రి మొనరించునే గాని, యది క్రూరమృగాన్వితమైన కాంతారము కాదు. తన జీవితము పై నాశించియున్న గోవిందరాము తాను మ్రింగిన విషమునకు విరుగుడు మం దున్నసీసా నిమ్మని యతిదీనముగ ననంతనారాయణను ప్రార్థింప సాగినాడు—

„ఆవజ్రాభరణములను చూపుము, సీసా నీకు యిచ్చెదను.''

తన్ను కృష్ణమీనమువలె అనంతనారాయణ హింసించునందున గోవిందరాము మోసప్రవృత్తి విజృంభించినది. అతడు చీకటిచాయలు నలుదెసల గ్రమ్ముట చూచి యొక్కయాలోచన చెప్పినాడు. అనంతనారాయణ సిగరెట్ కాల్చుకొనుచు, నిర్లక్ష్యముగ నొకచెట్టున కానుకొని కూర్చుండినాడు. పదిగంటలు దాటినది. ఎప్పుడు మాయమైనాడోగాని, అనంతనారాయణ ప్రక్కకు తిరిగి చూచుసరికి గోవిందరాము లేడు. వెంటనే తనజేబును తడుముకొనినాడు. మందుసీసా లేదు. అనంతనారాయణకు నవ్వు వచ్చినది.

„ నాటకము మరల ఆరంభమైనదా?''యనుకొని గోవిందరాము గమ్యస్థానమును తృటిలో నూహించినాడు నగేంద్రబాబు కున్నంత నిశితబుద్ధి అనంతనారాయణకు కూడ నున్నది. అతడు తాత్కాలికముగ గోవిందరామునుగూర్చి యోచన మాని, అతనికిచ్చిన నగల గహస్యము

నెరింగిన మీనానుపై నొక కన్నుంచుట ముందుగా చేయవలసినపని యని తలంచి మీనాను బస చేసియున్న హోటలువంక వెళ్ళినాడు. మీనానుకు, వైద్యనాథునుకు తన శక్తికొలదిగ నాలుగు తగుల నీయవలె నని-తన సింహబలము వారికి రుచిచూపవలెనని నిశ్చయించుకొనిన అనంతనారాయణ పెదవులపై చిరునవ్వు తళుక్కుమని మెరసినది. అత డు గోవిందరాము, వైద్యనాథను, మీనానుల నేమరరాదని-వీరిని, తన్ను మించిన ధీశాలి నగేంద్రనాథుడుకూడ తన యత్నములలో నుండునని తలపోసినాడు.

ఈసమయమున నగేంద్రనాథుడు పల్లావరమునకు అరమైలు దూరమున రోడ్డుప్రక్క తన కారులో కూర్చుండి సిగరెట్ కాల్చుకొన సాగినాడు. అతని కొక ధైర్య మున్నది. మీనాను బసచేసియున్న హోటలులోని నౌకరు నానాటి సాయంకాలము పోలీసుస్టేషనుకు పిలి పించి, రెండురూపాయలు బహుమానముగ నిచ్చి మీనాను చర్యల కని పెట్టుమని, యారాత్రి యతడు హోటలునుండి బయలుదేరగనే మేడ పైయంతస్తునుండి టార్చిలైటు నాలుగుసార్లు చూపుమని చెప్పినాడు. అం దుచే నత డట్లు సిగరెట్ కాల్చుచు మాటి మాటికి హోటలువైపు తనదృష్టి సారించసాగినాడు.

ఇంతలో మోటారుసైకిలు నెక్కి గిరీసుడు వచ్చి నగేంద్రబాబు ను కలిసికొనినాడు. "గుడ్ యీవెనింగ్ బాబూ! గోవిందరాము మృత కళేబరము మాకు కాన్పించలేదు."

"వెఱ్ఱినాయనా! గోవిందరామును మీనాను చంపునంతటి వెఱ్ఱి వాడు కాడు. అతడు అనంతనారాయణ యను కొ్రొత్తదొంగ-వీరి సంద రిని మించిన సింహముప్రక్క సురక్షితముగ నున్నాడు. ఒక గంటకు పూర్వమే అనంతనారాయణ సాన్నిధ్యమునుండి విడివడి యీవలకు

వచ్చినాడు. అతనిని మోసముచేసి పారిపోయి వచ్చినాడో, లేక అతడు పంపినాడో తెలియదు.”

“అనంతనారాయణకూడ యీనగలకొరకు వచ్చినాడా?”

“ఆహా! మనము కాలము వ్యర్థపుచ్చుటకు వీలులేదు. సోమసుందరచెట్టియారుగూడ మోసమునకు సంసిద్ధుడై యున్నాడు. నగలనతడెట్లో చేజిక్కించుకొన నెంచినాడు. కంపెనీని దగా చేయ నెంచినాడు. అందుచే నతడు మనకన్నులలో కారము చల్లెను. అనంతనారాయణను వంచించి నేను గోవిందరాము వలె నటన మొనరించి యున్నచో, తప్పక అతని గమ్యస్థానము మోహన్‌విల్లాయే యగును. అతని విశ్వాసమును పరీక్షించుట కొరకు చిన్న జోకు నేర్పరచి వచ్చినాను. నీ కిమ్మని చెట్టియారు కొకచీటి నిచ్చినాను. దాని నతడు చదివి చించివేయు పక్షమున, మన కతడు శత్రువే యగును. మావలను మోహన్‌విల్లాకు నేటిరాత్రి రాకుండ జేయుట యాతని ముఖ్యోద్దేశము. నీవు తిన్నగా చెట్టియారు భవనమునకు పొమ్ము. అతడు నాచీటి నియ్యగానే నేనో సైనికి త్యము ఘటిల్లునని గ్రహించి, సైకిలుపై నిచటకు వచ్చి, ముంగల గోడను దాటి తోటలో ప్రవేశించుము. నేను వచ్చువరకు నీ వచటనే యుండవచ్చును.”

“ఓ. కే. రైట్ హో బాబూ” అని గిరీశుడు మోటారు సైకిలు స్టార్టుచేసి రంయిమని రెండుక్షణములో మోహన్‌విల్లావైపు పోయినాడు.

అనంతనారాయణకు తెలియకుండ పారిపోయివచ్చిన గోవిందరాము ఆచీకటిలో మోహన్‌విల్లా వైపు బయలుదేరినాడు. రాతిపైనైన తూలిపడినచో నాసీసా పగిలిపోవు నను భయ మొకవైపున నతనిని పీడింపసాగినది. ఈ ముసలిగుడ్డ నాకీ సీసాలోని మందు త్రాగుట సమంజస మను తలంపుతో. నతడు మెల్లగా తప్పటడుగులు వేయుచు మోహన్

విల్లా చేరినాడు. జైలులో నుండగా చెట్టియారు ఏజంట్లు గోవిందరాము నకు నగలను తిరిగి యిచ్చివైచినచో పదివేలరూపాయలరొఖ మిచ్చుటకు చెట్టియారు సంసిద్ధుడై యుండెనని చెప్పిరి. రాత్రిసమయమున అటకు బోయి యాపదివేలును స్వీకరించుట క్షేమకరమని యాజిత్తులమారి తలపోసినాడు. తనకు కబురంపినప్రకారమే యొక్క నౌకరైన గేటు దగ్గర లేడు. అతడు తిన్నగా హాలులోనికి బోయి "మిస్టర్ చెట్టియార్!" అని పిలిచినాడు.

"ఎవరు ? గోవిందరాం, కమిన్." అను మాటలు వినిపించినవి. గోవిందరా మతని [illegible]నికి వెళ్ళినాడు. సోమసుందర చెట్టియారు వదన మానందముచే వికసించినది. తన కిప్పుడు సునాయాసముగ తనయా[illegible] లక్ష[illegible]మూల్యముల విలువగల యాభరణములును లభించును. నగేంద్రశా[illegible]యావలిలో నెచ్చటనో తిరుగుచుండును. అతడు తిరిగి తిరిగి వచ్చి నగలు దొరకలేదని సమాధానము నిచ్చినపు డలాగునా యని తాను తటస్థముగ నూరకుండవచ్చును. అవి తాను క్రొత్తగా నిర్మించిన రాతిగదిలో భద్రముచేయావచ్చును.

గోవిందరాము భీతిచే నాపాదమస్తకము వణక సాగినాడు. అతని ముఖము గల్లవడినది. అతని యవయవములు క్రమముగా స్వాధీనము తప్పుచున్నవి. ఎడ్మైన జేబునుండి ముందుసీసా తీయుట కతడు విశ్వప్రయత్నము చేయసాగినాడు. వానిని చూచి, యాకోటీశ్వరుడు "ఏమిటది? ఏమట్లు బాధ పడుచున్నావు గోవిందరాం?" అని ప్రశ్నించినాడు.

"ఒ-ఒక-గ్లా-గ్లాసు-ని-మ్ము" అని గోవిందరాము పలికినాడు. మాటకూడ స్పష్టముగా వచ్చుటలేదు. చెట్టియారు లేచి గ్లాసు తెచ్చినాడు. —

"ఆ-గ్లా-స్-బ-ల్ల-మీ-మీద-పె-ట్టు" అతడు తనయవసానదశ ప్రాపించినదని తెలిసికోలేకపోయినాడు. శెట్టియారు గ్లాసు నిచ్చినాడు. అదిబల్లపై పెట్టుటలో బల్లకు తగిలి కొంచెము బ్రద్దలైనది. ఆగ్లాసులో వణకుచున్న చేతితో యీమందు పోయగలనా లేదాయని గోవిందరాము సంశయించుచుండుటచూచి, శెట్టియారు "నీకు నేను స్నేహితుడను. ఏమి సహాయము కావలెనో చెప్పు" మని సమీపించినాడు. తన్నుత నేమి చేయునో యని గోవిందరాం- "పో-దూ-దూరము-గా-పో" అనినాడు. శెట్టియారు కేమియు నర్థము కాలేదు సరికదా ఆత్ర మధిక మైనది.

"ఇవిగో పదివేలరూపాయలు. ఆరహస్యము చెప్పినంతనే అయిదువేలు ముం దిచ్చెదను-నగలు చేజిక్కినంతనే అయిదువే లిచ్చెదను. చెప్పుము."

"పదివేలరూపాయ"లను మాటవినినంతనే గోవిందరాము నేత్రములానందోజ్జ్వలములైనవి. అతనిలోని చైతన్యముకూడ చాలవఱకు నశించినది. ఆరహస్యము చెప్పినచో తన కేమియు నీయ డేమో యని భయము-అట్లశక్తుడయ్యు గోవిందరా మెట్లో చేయి పైకెత్తి యాసీసా నోటిలో నుంచినాడు—

ఆమందు నెట్లయిన త్రాగుదమని ప్రబలయత్నము చేసినాడు. కాని, పాపము! సీసాకార్కును తీయనే లేదు. ఆదృశ్యము చాలజాలిగొలుప జాలియుండెను. ఇదంతయు శెట్టియారు నిశ్చేష్టుడై చూచుచున్నట్లే నిలువబడిపోయినాడు. గోవిందరాము ఫాలభాగము స్వేదముచే నిండిపోయినది. కార్కునెట్లో పండ్లతో లాగినాడు. ఆమందంతయు నొక్కగుక్కలో త్రాగివైచినాడు.—

"ఏమి జరిగినది? ఇప్పుడు చెప్పుము" అని శెట్టియారడిగినాడు. గోవిందరాం కొంచెము స్మృతి కోల్కొని యిట్లు చెప్పినాడు.—

"ఆదుష్టుడు-మానను నన్ను ఉరితీయ పోయినాడు-ఇంకొకడు-వచ్చి-యిక్కడకు-తీసుకొనివచ్చి-విష మిచ్చినాడు-దానికి-విరుగుడే-యీ మందు-ఆసీసా-ఆతని-జేబులో-నుండి-దొంగిలించినాను-కాని- విరుగుడు--కాదు-దానిలో-ఏదో-బాగింది-వలె-ఉ-న్న-ది." అనుచు గోవిందరాము కుర్చీలోనుండి తూలి క్రిందబడిపోయినాడు—

"విష మీయబడినదా! గోవిందరాం! నగ లెక్కడ నున్నవి? చెప్పుము" అనినాడు శెట్టియారు.

"సొంట్రిల్-హెయిలో నా-గదిలో-ఉ-న్న-ది-ప-ది-వే-లు-యియ్య-" అని గోవిందరాం కన్నుల మూసినాడు-పాపము-మరిమాట లేదు.

సోమసుందర శెట్టియారుకు కోపముచే నోడలు మండిపోయినది. అతడు గోవిందరాము నాడి పరీక్షించినాడు-ఆగిపోయి యున్నది. "చని పోయినాడు-విష మిచ్చిన దుర్మార్గునకు చెప్పినాడేమో-కర్మము" అని శెట్టియా రనుకొనుచుండగా నౌకరు తలుపు తట్టినాడు—

"ఎవ రది?"

"నేను సార్. డిటెక్టివు నగేంద్రనాథ్ గారికొరకు వారి అసిస్టెంటు వచ్చియున్నారు-" అని నౌకరు చెప్పగా, సోమసుందర శెట్టియారు "ఆయన లేరు. మదరాసుకు వెళ్లిపోయినారు. అక్కడకు రమ్మనుమని చెప్పు మన్నారు-ఇట్లే ఆయాసిస్టెంటుతో చెప్పు" మని బదులు పలికినాడు.

సోమసుందర శెట్టియారు కేమియు తోచుట లేదు. గిరీశుడు వెంటనే వెళ్ళిపోయినాడు. అయిదు నిమిషములైనది. అతడు తోటలో ప్రవేశించి, శెట్టియారుగదికిటికీచెంత నాగాఢాంధకారములో నిలువబడి లోనికి తొంగిచూచినాడు. గోవిందరాము మృతకళేబరమును భుజముపై కెత్తుకొని. సోమసుందర శెట్టియారు మరొకమార్గమున తోటలోనికి వెళ్ళినాడు. ఈలోపుగా గిరీశుడు కిటికీలోనుండి యాగదిలోనికి దిగి, టేబిలుపై నున్న కొంచెము బద్దలైపోయిన గ్లాసును. గోవిందరాము జేబులో

ని సీసాయును సంగ్రహించి మరల తోటలో ప్రవేశించినాడు. అతనికి ధన మిచ్చెదనని యాశపెట్టి రావించి, సోమసుందర శెట్టియారే హత్య గావించె నేమో యని గిరీశుడు సందేహించినాడు. ఆరెండును సాక్ష్యము లుగ నుపయోగపడునని యతని ధైర్యము. గోవిందరాము మృతుకళేబ రమును తోటగోడ యావలపడవైచి, శెట్టియారు లోనికి వచ్చి బల్ల మీద వైన్‌గ్లాసు, మందుసీసా లేకుండుట గమనించి, నౌకరును పిలిచి, "యెవరైన తనగదిలో ప్రవేశించినారా" యని యడుగ, నా పరిచారకుడు "యెవరును రాలే"దని సమాధానము చెప్పినాడు. ఇక నచ్చట తడయుట నిష్ప్రయోజనమని తలంచి, గిరీశుడు మోహాన్‌విల్లా ప్రక్కనున్న యడవి లోనికి వెళ్ళినాడు—

నిర్జనమై కన్పట్టిన యాయడవిలో నొక చెట్టు మొదట గునపము-పెద్దగోయి, టార్చిలైటు వెలుగులో కాన్పించినవి. "ఓహో! నగలుయీ వృక్షాగ్రముకడనే భూస్థాపితము చేయబడియుండును. దొంగల నారసిన నగేంద్రబాబు బోనులోనికి త్రోసియుండునా?" యని తలపోసి మరికొన్ని యడుగులు ముందునకు వైచి, తూలిపడినాడు-టార్చిలైటుకాంతిలో నత డు స్మృతిహీనుడై పడియున్న నగేంద్రబాబును చూచి, నిర్విణ్ణుడై "అన్నా! అన్నా! దెబ్బతగిలినదా?" యని యడిగినాడు—

సమాధానము లేదు.

పదునాల్గవ ప్రకరణము.

ముకుందలాల్.

మోహాన్‌విల్లా ననుసరించియున్న యడవిలో ఆయులక్షలరూపా యల వజ్రాభరణముల కొరకు దురాశాపిశాచములు తగవు లాడు కొనుచున్ననాటి యర్ధరాత్రిమున మదరాసులో "గ్రీన్‌విల్లీ" హోటలు

లులో రామోనా యొక్క గదిలో కూర్చుండి ముకుందలాలు రాకకై వేచియున్నది. ముకుందలాలు ఆమె యజమాని-భాగస్వామి.

తుదకు 12-30 గంటలకు ముకుందలాలు వచ్చినాడు. మార్గాయాసఖిన్నుడై యున్న ముకుందలాలు ముఖమండలము విచారమేఘావృతమై యుండుటగాంచి మానసమోహనాంగి కించి దుదంచితమంద హాసచంద్రికలు లేబెదవులపై తాండవింప తనకీగంట నాతని వీక్షించి "ఏమట్లున్నావు? ముకుందలాల్! ప్లాను కొనసాగినదికదా!" అనినది.

"ముందుగా కొంచెము విస్కీ కావలె" నని యతడు పలుక రామోనా గంట మ్రోగించినది. వెయిట్రెస్ వచ్చి విస్కీ-సోడాలు కలిపిన గ్లాసు నాతనికిని, కాఫీతో నుండినకప్పును రామోనాకును యిచ్చినది. అతడు రెండుగ్లాసుల విస్కీ త్రాగి "ఇంకను కృష్ణమీనను టెలిఫోనులో నేమియు చెప్పలేదా?" యని ప్రశ్నించినాడు.

"ఫోను చేయును. తప్పక ఫోను చేయు" నని యాసుందరి సోఫాలో జేరగిలబడి "నీవట్లు ముఖము ముడుచుకొని యున్నావు! ఏమైనది? చెప్పుము" అనినది.

అత డేలనో కాని కోపోద్రిక్తుడై "చెప్పుట కంతగా ముఖ్యమైనదేమియును లేదు. వేంకటరాం, కరుణాకరన్‌ల దగ్గరనుండి యేమైన టెలిఫోనువార్త వచ్చినదా?" యని యడిగినాడు—

"వచ్చినది. వారు మోసగించి, తిరువత్తియూరు తమతో నను సరించ జేసినది వైద్యనాథనును కాదట. నగేంద్రనాథుని అసిస్టెంటు గిరీశుచంద్రుడట."

ముకుందలా లిట్లనినాడు—

"సరే. ఇంక నాగిరీశుడు అసిస్టెంటుగా నుండ నక్కరలేదు. యజమానిగనే యుండవచ్చును."

ఆతురముతో రామోనా "ఏమి? ఇది తుదకు హత్యాపరాధము వరకు పరిణమించినదా? రాత్రి మోహన్‌విల్లా ప్రక్క నేమి జరిగినదో చెప్పుము. హత్యయే జరిగి యున్న యెడల నేను మీసంబంధము వదలు కొందు" ననినది—

"ఏమి? పిరికితనము!"

"పరిహాసముల కిది సమయమా ముకుందలాల్! ఏమిజరిగినదో చెప్పెదవా? నేను వెడలి పోవచ్చునా?"

"రామోనా! ఏమాయాతము. నగేంద్రనాథుని వైద్యనాథను హత్య గావించినాడు."

"హత్యయే!" యని యామె భయకంపితయై లేచి "అంతయు సాంతముగ చెప్పుము. నగేంద్రబాబు నాకు రెండు మూడుసార్లు మహోపకారము చేసి యున్నాడు" అన్నది.

"అట్లయిన బహుమానముగ నీఫోటో పంపలేక పోయినావా?"

"ఆమాటలు కట్టిపెట్టి-నిజము చెప్పెదవా లేదా?"

"చెప్పుట కేమున్నది? మీనను తప్పక గోవిందరామునుండి నగలు పాతిపెట్టబడినచోటు నెరుంగునని యూహించినాను. అందుచే మోహన్‌విల్లా ప్రక్కనున్న యడవుల చేరువకు పోయి వేచియుంటిని. మీనను వచ్చి, పల్లావరములోనున్న హోటలుగదిలో బసచేసినాడు. చీకటి పడినంతనే యాతడు యీవలకు వచ్చినాడు. ఆయడవిలో నప్పుడు మీనను-నేను-నగేంద్రనాథుడు-మరొక నూతన వ్యక్తి యున్నారము. ఆయంధకారములో నేను యెవ్వరిని అరగంటవరకు చూడలేకపోతిని. తరువాత మీనను ఒకచెట్టుమొదట గోయిత్రవ్వినశబ్దము వినిపించి, తేనె టీగవలె మెల్లగా నటకు పోయినాను. మొదటిచెట్టుదగ్గరే గోయితీసినది. అందరను వంచించుటకు రెండవవృక్షముకడ నొకగోయి యున్నది. నాప్రక్కనుండియే నగేంద్రనాథు డాసమయమున ముందుకు వెళ్ళినా

డు. వైద్యనాథను శక్తికొలది నగేంద్రనాథుని శిరముపై కొట్టగా, నతఁడు ముద్దవలె నేల గూలినాడు. నేను వైద్యనాథను శిరస్సుపై నాకడనున్న లాటీకర్రతో కొట్టి స్మృతిహీనుని గావించితిని. ఇంతలో నెచ్చటినుండియో దయ్యమువలె నాకొత్తమనుజుఁడు వచ్చి మీానను పైఁబడి, యాపెట్టె మొదలున త్రవ్వినగోయినుండి తీసిన సూట్ కేసు నూడలాగికొన బోయినాడు. అప్పుడు నే నావ్యక్తిపై కలియబడినాను. ఇంతలో మీానను సూట్ కేసుతో పారిపోయి టూసీటరు నెక్కినాడు. నన్నొకటి కొట్టి యాడయ్యము తిట్టుకొనుచు నాయంధకారములో మాయమైనాడు. నేను మోటారుసైకిలు నెక్కి తిరిగి వచ్చినాను.''

,, అట్లయిన నగేంద్ర[illegible] చూడలేదా?''

,, నాహని నగలమ[illegible], చనిపోయిన [illegible]క్తివుల కళేబరము కాదు. ''

,, అవును. అది [illegible]మే '' యనిన రామోనా[illegible]హృదయమున ముకుందలాలు నెడ నాకె[illegible]ంతో యసహ్యము కల్గిన[illegible].

,, రామోనా! లేని[illegible] విషయములను గు[illegible] యాందోళనపడినచో మనస్సు పాడగుటకం[illegible] కలుగదు. తెలిసినదా? ఇటువంటి వ్యవహారములో నగేంద్రబాబుకే కాదు, మన కందరకునుగూడ విపత్తులు కలుగుచునే యుండును. ఇంతకు మన విషయమై యోచింపుము. నగలున్న సూట్ కేసు మీానను చే జిక్కినది. అతడు మన కేమియు నీయక మనల వంచించునేమోయని సంశయించుచున్నాను. ''

,, భయము లేదు. అతడు తప్పక ఫోను చేయును. ఆయాభరణముల నతఁడు విక్రయింపఁజాలడు. నేనే దొంగసొత్తులు కొనువారి కవియంటగట్టవలయును. వైద్యనాథనును గూర్చికూడ మనము ఆలోచింపవలయును—''

" రామోనా! ముందు మీనను సంగతి తేలనిమ్ము."

పావుగంట గడచినది. టెలిఫోను బెల్ గణగణ మ్రోగినది. ఆమెవెళ్ళి " హల్లో " అన్నది. మీననే! —

"రామోనా! నేను-మిత్రుడను. అంతయు సాంతముగ నెరవేరినది."

" సంతోషము. ఉదయమున సరిగా 9-30 గంటలకు ఆఫీసుకు తీసికొనిరమ్ము."

" తప్పక —"

రామోనా సోఫాపై గూర్చుండి ముకుందలాలుతో మీనను సమాధానముల చెప్పినది.

" ఇప్పుడే యిక్కడకు రమ్మన లేకపోయితివా?"

" వెఱ్ఱివాడా! రేపైన నతడు వచ్చి, యానగలను మనచేతిలో బెట్టుననియే తలచితివా? అయితే వైద్యనాథను విషయము? —"

" వా శోకహంతకుడు. ఒకవిషయము నమ్ముము. రేపటియుదయమున 9-30 గంటలకు మీనను రాక పూర్వమే ఆఫీసులో వైద్యనాథ నుండును. అతడు మీనను సంగతి తేల్చుకొనును. ఎవరు గెలిచెదరో వానిని వెయిటింగుగదిలో నేను కలిసికొని-వారిపని పట్టి నగలను జాగ్రతచేయుదును.

" వైద్యనాథను తప్పక వచ్చునా? "

" నీకెందుల కాయనుమానము! ఒక చిన్న చిత్రము చేయుదును. నేను వచ్చి ముందుగా ఆఫీసులో నిన్ను కలిసికొని, నాగదిలోనికి వెళ్లెదను."

ఇట్లని ముకుందలాలు వెడలిపోయినాడు. రామోనా యచ్చటనే యుండిపోయినది. ఆరులక్షలరూపాయల విలువైన యాభరణముల ను గూర్చి పోరాట మారంభమైనపుడు ముకుందలాలుకూడ నాటక మాడి తన యిచ్చవచ్చినచొప్పున వ్యూహముల పన్నుటలో నున్యక్తుడగుట యాశ్చర్య మే మున్నది?

పదునైదవ ప్రకరణము.

మీనను నిష్క్రమణము.

మరునాటి యుదయమున రామోనా హౌంట్‌రోడ్డులో 183 వ నెం॥ భవనములో నున్న మీనను ఆఫీసునకు 8-45 గంటలకే వెళ్ళినది. ఆమె దృష్టి వెంటనే మీనను గది వైపు ప్రసరించినది. ఆతలుపు తాళము తీయుబడియున్నది.

ఆమె గుండెలు కొట్టుకొనుట ఒక్క క్షణమాత్రమాగిపోయినది. హంతక చక్రవర్తి వైద్యనాథ నప్పుడే వచ్చియున్నాడు. ఆమె యాగది లోనికి వెళ్లక తిన్నగా తనగదిలోనికి పోయి టైపుమిషనులో కాగితము పెట్టి ఏవో యర్థములేని వాక్యములు టైపుచేయ సాగినది. ఆమె యొక సారి లేచి తన గదికిని-మీనను గదికి గల తలుపులను లోపల గొళ్లెము పెట్టి-ధైర్యముతో తిరిగి టైపుమిషనుకడకు వచ్చి టైపు చేయసాగినది. ఆమె హృదయము భయముచే నిండిపోయినది.

8-55 గంటలకు ముకుందలాలు వచ్చి, రామోనాను కలిసి కొని, మందహాసము చేసినాడు. ఆమె తన గదిలో లోపల గొళ్లెము పెట్టుకొనియుండుట నతడు చూడకపోలేదు. అతని కోటుజేబులో రివాల్వరున్నదని యామె గ్రహించి, భయకంపితయయ్యు లేని ధైర్యము తెచ్చుకొనినది. ముకుందలా లామెను సమీపించి, "ఒక్కటైన కదలకుము. ఏమైన జరిగినచో-నీవు మీననుటైపిస్టునని, యంతకు మించి యేమియు నెరుగనని-చెప్పుము. నే నేమి చెప్పవలెనో ఆలోచించుకొందును." అని వెడలిపోయినాడు.

9 గంటలకు మీనన్ టక్‌టక్‌మను జోడుచప్పుడు వినిపించినది. ఏమిజరుగునో యని రామోనా హడలి పోసాగినది. అర్థములేని వాక్యములను టైపుచేయుట మానలేదు. ఆమె పది పంక్తులైన టైపు చేయ

లేదు. మీనను గదిలో నిర్వురు రూక్షకంఠస్వరములతో సంభాషించుట వినిపించినది.

నిజముగా వైద్యనాథను వచ్చియున్నాడు. అతని చేతిలో రివాల్వరున్నది. మీనను రెండుచేతులను బల్లపైనుంచి, కూర్చుండినాడు. అతడు భయకంపితుడై వైద్యనాథను ప్రశ్నలకు సమాధానములు చెప్ప సాగినాడు. క్రౌర్యము వైద్యనాథను నయనములందు ప్రతిఫలించుచున్నది. మీనను గద్గదకంఠముతో నిట్లు చెప్పినాడు--

" వైద్యనాథన్! ఆదుర్మార్గుడు గోవిందరాము నుండి నగలు మెచ్చట దాచినాడో కనుగొనుటకే సెంట్రల్ జెయిల్ కడకు పోయినాను. వానిని హింసించి యారహస్యము తెలుసుకొన్నాను. నిన్ను వంచించుటకే నిశ్చయించుకొన్నచో యిక్కడకు వచ్చి యుందునా?"

" నగలను తెచ్చినావా? "

" అదిగో సూట్ కేసు. ఆతాళమునుకూడ నేను తీయుటకు ప్రయత్నించలేదు. నీభాగము నీవు తీసికొనుము. "

వైద్యనాథను ముందుకు వంగి మీనను జేబులోని రివాల్వరు తీసికొనినాడు. మీనను భయ మినుమడించినది.

" నేను నిన్న ఉదయమున జైలుకడకు వచ్చినాను. " మీనను సమాధానము చెప్పలేదు.

" అలిమేలుపొలమునకు సమీపముగా కూడ వచ్చినాను-తిరువత్తియూరు హైరోడ్డుమీద--"

మీనను:—" అట్లయిన మోటారుసైకిలు నెక్కి వచ్చినది నీవేనా? నే నెవరో పోలీసు ఉద్యోగి యనుకొని మఱ్ఱిపుదగ్గర మరొక కారునుంచి, పొలములోనికి పోయినాను—"

" అవును. నీప్లాను చక్కగా పనిచేసినది. నీ అనుచరులు వేంకటరాం, కరుణాకరనుల ననుసరించినది డిటెక్టివు నగేంద్రనాథుని అసిస్టెం

టు గిరీశచంద్రుడు నా కంతయు వేంకటరాం చెప్పినాడు."

మీానను నేత్రములనుండి క్రోధాగ్ని విస్ఫులింగము లురలినవి--"వేంకటరామ్ వెధవ చెప్పినాడా?" యనినాడు—

ఆమాటకే వైద్యనాథ నెదురుచూచినాడు—

"అదే కాదు. ఆపొలములో గోవిందరాము కంఠమున కురి తాడు తగిలించి వెళ్ళిపోయినావని కూడ చెప్పినాడు. గోవిందరాం ఏమైనాడు?"

"నే నతని నక్లే పొలములోనుంచి వెడలిపోయినాను."

బహుశః వైద్యనాథనే యాగోవిందరామునకు బంధ విముక్తి కలిగించియుండునని మీానను తలపోసినాడు. వైద్యనాథ నిట్లు లనినాడు—

"నాకు గోవిందరా మేమియును చెప్పలేదు. నేనతని నసలు చూడనేలేదు. ఆపొలములో వానినట్లేల ఉరిత్రాడు కంఠమునకు తగిలించి, వెళ్లి పోయి నావు? నన్ను మోసముచేయుటకు కరుణాకరన్, వెంకటరాముల నేల యుంచినావు? నేను వారి ననుసరించి తిరువత్తియూరు పోవుదు నని-వెంకటరాము నీవాపొలములో నున్నావని చెప్పునని-నే నచ్చుటకు వచ్చుసరికి గోవిందరాము మృతినొందునని-నీవు పారిపోయి యెచ్చటనో యుండి పోలీసులకు నన్నిహత్యాపరాధమునకు బంధించుమని టెలిఫోను చేయవచ్చునని తలచితివి కాదూ?"

"లేదు."

"ఛీ కుక్కా! అసత్యము లాడెదవు. నిన్ను చిత్రవధ చేయుదు" నని రివాల్వారు గురి చూచినాడు—

"చంపకు- వదులు - దయయుంచి వదలుము. నాకు నగలలో భాగము వలదు. వైద్యనాథన్! చంపకుము" అని మీానను ప్రార్థేయ పడినాడు.

ఆమాట లన్నియు రాజే... వినినది. 'అయ్యో' యని

యామొగదినుండి వినిపించినది. వైద్యనాథను రామోనా గదిలోని కున్న తలుపును శక్తికొలదిగ తన్ని-రివాల్వరును పేల్చినాడు.

మీనను నిర్జీవుడై బల్లపైనుండి క్రిందబడిపోయినాడు. వైద్యనాథను రివాల్వరును ఆ చనిపోయిన మీననుచేతిలో నుంచినాడు. ఎవరైనజూచి ఆత్మహత్యయని తలంతురని అతనియుద్దేశము. వెంటనే సూట్ కేసు తీసికొని ద్వారమువైపు పరుగెత్తినాడు. ఒకక్షణమైన కాలేదు. ఈలోగా తటిల్లతవలె మొక్క యదటునవచ్చి పడినాడు అనంతనారాయణ. పర్వతమువలె నతడు వైద్యనాథనుపై బడి, చెంపపై నొకసారి-గుండెలపై నొకసారి సాచి గుద్దినాడు. వైద్యనాథను కనులు తెగచి చూచు నంతలో సూట్ కేసుతో అనంతనారాయణ క్రిందకు దిగిపోయినాడు.

వైద్యనాథను ఆవిధముగ మదరాసువీధులలోనికి వచ్చుటకు సాహసింపలేడు. అరనిమిషములో వేషము మార్చుకొని, లిఫ్టులో క్రిందికి దిగి మెట్లువైపు పరుగెత్తినాడు.

పదునాఱవ ప్రకరణము.

అనంతనారాయణ విజయము.

వైద్యనాథను కన్నులలో నగ్ని ప్రతిఫలించుట చూచిన అనంతనారాయణ, ఆకార్యము పూర్తిగ నెరవేర్చుటయే యుక్తమని తలంచినాడు. అతడు వీధితలుపు ప్రక్క నిలిచినాడు. సూట్ కేసు తనప్రక్క నుంచి, పరుగుపరుగున వచ్చిన వైద్యనాథనును రెండుచేతులతో పట్టుకొని ఒక్కటికొట్టె త్రోసియుసరికతడు సైడ్ కాలువలో పడినాడు. దారిని పోవు ప్రజ లాచిత్రమును జూచుచున్నంతలో అనంతనారాయణ

సూట్ కేసుతో నచ్చటనున్న కారులో నెక్కినాడు. శేఖర్ రంయిమని కారును పోనిచ్చినాడు. అనంతనారాయణ వెనుదిరిగి చూచి పక్కున నవ్వి, „శేఖర్! నేను వైద్యనాథునే కొట్టినా ననుకొంటిని. కాని, అతడు కాడు. వేరొకనిని కొట్టినాను. అదిగో! అతడు-బ్రౌన్ సూట్‌లో నున్నాడు. వేచి, మఱొక కారులో మనల ననుసరించి వచ్చుచున్నాడు. కారును క్లబ్ దగ్గర ఆపుము. నీవు వెనుకప్రక్కకు రమ్ము.'' అనినాడు.

క్లబ్బులోనికి సూట్ కేసుతో అనంతనారాయణ వెళ్ళి, దొడ్డిదారిని దిగినాడు. శేఖర్ కారునెంబరుప్లేట్లు మార్చినాడు. పదినిమిషములైన పిదప వారు దగ్గరనేయున్న కారుషెడ్ లోపల గొళ్లెము పెట్టుకొని యా సూట్ కేసు తాళము బ్రద్దలుకొట్ట సాగినారు. షెడ్ తలుపుసందులలో నుండి, రివాల్వరు రెడీగా నుంచుకొని వైద్యనాథను తొంగిచూచినాడు. కాని, ఆశ్చర్యము! సూట్ కేసులో నగలు లేవు! అన్ని సంచులును కాళీగా నేయున్నవి.

„గోవిందరామే నగల నందరను వంచించినా'' డని యనంతనారాయణ పలికినాడు. వైద్యనాథ నిది చూచి, తెల్లబోయి, వెడలిపోయినాడు. „ఆమూర్ఖుడే-గోవిందరామే-వాడు వంచించియుండెనా-'' యని వైద్యనాథను పండ్లు పటపట కొరికినాడు. ఇట్లని యతడు తన జేబులో నుండి యొక పదిరూపాయలనోటు తీసినాడు. అనంతనారాయణ మౌంటురోడ్డులోని మీానను ఆఫీసుకువచ్చి తన-కడనుండి సూట్ కేసు తీసికొని పోయినపుడు క్రిందపడిన పదిరూపాయలనోటది దానిపై గోవిందరాముచే వ్రాయబడియున్న వాక్యము „పాలలో నీరు కలిపి, రెండు ఔన్సుల కాఫీ చేయు''మని యుంట చదివినాడు. తప్పక అదియే-యానగలు భద్రము చేయబడియున్న స్థలము తెలుపు సూత్రము. దాని నెట్లైన భేదింప దలచినాడు.

సరిగా 9—20 గంటలైనది. ఆసమయమున వైద్యనాథను హారాంటరోడ్డులోని ఆఫీసునకే వెళ్లియున్నచో-నతడు నిశ్చయముగా మహదాశ్చర్యనిమగ్నుడై యుండెడివాడు. తొలినాటిరాత్రి తాను కొట్టినదెబ్బకు నిజముగా డిటెక్టివు నగేంద్రనాథుడు మృతినొందియే యుండునని భావించినాడు. కాని, 9—20 గంటలకు శిరస్సునకు కట్టు కట్టుకొని, యచంచలమనోనిశ్చయముతో నగేంద్రబాబు కారునెక్కి మిానన్ ఆఫీసునకు వచ్చినాడు. హంతకుడైన వైద్యనాథనే తన్నుకొట్టెనని అతనికి తప్పక భయంకర ప్రతీకారము చేయవలెనని నగేంద్రనాథుని సంకల్పము. అతడు మేడనెక్కి వెయిటింగురూమును సమిాపించుపరికి- భయాకంపితయై ఆఫీసు నుండి వెడలిపోవు నుద్దేశముతో నీవలకు వచ్చుచున్న రామోనా కాన్పించినది. నగేంద్రబాబును చూచి యామె సంభ్రమాశ్చర్య భయ విహ్వలయైనది. ఆమె తిన్నగా తనఆఫీసుగదిలోనికి వెళ్లినది. నగేంద్రనాథుడు శిరోవేదనము దుర్భరముగా నున్నను, పట్టుగల కలవాడగుటచే నామెను వెంబడించినాడు. గిరీశుడు కారుదగ్గర నిలచియున్నాడు.

పదునేడవ ప్రకరణము.

ప్రశ్న—సమాధానము.

నగేంద్రబాబు రామోనా గదిలోనికి వెళ్లినాడు.-ముకుందలాలు రామోనా భాగస్వామిమాత్రము కాన్పించలేదతనికి. అతనివంక రామోనా దయ్యమును చూచినట్లు చూడసాగినది. ఆమె చూపులో నేదో యర్థమున్నదని - దానిని తెలిసికొనుట ప్రధానమని నగేంద్రనాథుడు తలంచినాడు. రామోనాకును వైద్యనాథనునకును సంబంధమేమి? తన్ను గతరాత్రిమున శిరస్సుపై వైద్యనాథను కొట్టినాడని యామెకెట్లు తెలిసినది? ఎపుడు తెలిసినది?

"రామోనా! ఆటపాఁయమైన యీవృత్తి పాఁణములమీఁదికి వచ్చినదా?"

"లేదు, నగేంద్రబాబూ! కొంచెము ఉద్రేకము మాత్రమే. ఆనాడు నీవు సలహా నిచ్చితివి. ఆప్రకారమే చేసియున్నచో నెంతో బాగుండియుండును—"

"ఇప్పుడు మించిపోయినదా? ఏదైన భయంకరమైన కార్యము జరిగినదా?"

"లేదు. నీవు చనిపోయినావని తలంచితిని."

"నన్ను చూచి నీవు లోనికి పరుగెత్తుకొని వచ్చినపుడే నేను గ్రహించినాను." ఇట్లని యాతడు మీనగదిలోనికిఁబోవు తలుపు తెరవఁబోయినాడు. రామోనా లేచి చరచర వెడలిపోయినది. నగేంద్రనాథుఁడు పెరఁడాకడకు బోయి, గిరీశుని పిలిచి "రామోనాను కారులో కూర్చుండఁజేయుము. ఇప్పుడే వచ్చెద"నని, యాగదిలోనికి వెళ్ళి, మీనను మృతకళేబరము-రివాల్వరు చూచినాఁడు—

"మీనను గంగమునుండి నిష్క్రమించినాడా? ఆత్మహత్యయని తలంపఁజేయుటకై పన్నిన వలయా?" రామోనాకు ఉద్రేకము యిప్పుడు కావలసినంతకంటె నధికముగనే కలిగినది. ఆగది - రామోనాగది నాల్గునిమిషములలో నగేంద్రబాబు వెదకినాడు. రామోనా టైపుమెషీనులోనున్న అర్థములేనివాక్యములు టైపుచేసిన కాగితమును, వేస్టుపేపరు తొట్టిలోనుండి టైపుచేయబడిన మరిరెండుకాగితములను తీసి జేబులోనుంచుకొని, టెలిఫోనులో సి. ఐ. డి. యిన్‌స్పెక్టరు శ్రీనివాసనును యిర్వురు మువ్వురు పోలీసులతో రమ్మనుమని చెప్పి, కుర్చీలో కూర్చుండినాడు.

పావుగంటలో శ్రీనివాసను వచ్చినాడు. నగేంద్రబా బిట్లనినాడు.

"మీనను హత్య గావింపబడినాడు. హంతకుడు వైద్యనాథన్. అతనిపై అరెస్టువారం టొకటి జారీచేయించుము. వేంకటరాం, కరుణాకరనులగూడ నరెస్టుచేయించుము. లేదా, వారిని పిలిపించి, ప్రశ్నించినచో నీరహస్యము కొంత తెలియగలదు."

"గోవిందరామో?" యనినాడు ఇన్‌స్పెక్టరు—

"అతడు మృతినొందినాడు. అతని కళేబరము పల్లావరములోని మోహన్‌విల్లాప్రక్క పడియుండుట మాగిరీసుడు చూచినాడు. అది పల్లావరము పోలీసు సబిన్‌స్పెక్టరుకు రిపోర్టు చేసినాము."

"నగలు దొరకినవా?"

"ఇంకను లేదు. రాత్రి వైద్యనాథను నాశిరముపై కఱ్ఱ కొట్టినాడు. చాలబాధగ నున్నది. ముందుగా కొంచెము విశ్రాంతి యవసరము. నేను సాయంకాలము కలిసికొందును. ఇది ఆత్మహత్యకాదని హత్యయని ఋజువు కావలెను—"

ఇట్లు పలికి, నగేంద్రనాథుడు క్రిందికి దిగి కారు నెక్కినాడు. రామోనా పెంకితనము చేయక కారు నెక్కియున్నది. "గిరీశా! తిన్నగా, యింటికే-" యనినాడు.

"రామోనా! పోలీసులు వచ్చినారు. నేను ఆఫీసులో ప్రవేశించుసరికి మేడమీద నీవొక్కర్తుకవే యున్నావని పోలీసులతో చెప్పమరచినాను. చెప్పియున్నచో పోలీసు లీసరికే నిన్నరెస్టు చేసియుందురు. కాని, నీకు మరియొక ఛాన్సు నీయ దలంచినాను. పారిపో బ్రయత్నించితివా, మరింత గాఢమైన యగాధములో దిగిపోవలసి యుందువు."

"పారిపో నగత్యము లే"దని బదులు పలికినది రామోనా.

కారు పూనమల్లి హైరోడ్డులోనున్న నగేంద్రనాథుని భవనముకడ నాగినది. దుర్గాదేవి రామోనాకు కాఫీ కాచి యిచ్చినది. రామోనా యాంగ్లోయిండియన్ యువతి యని పాఠకులు మరచియుండరు.

కొంచెము విశ్రాంతి తీసికొనినపిదప,తనగదిలోనికి రమ్మని చెప్పి నగేంద్ర నాథుడు, గిరీశుడు స్టడీరూములోనికి వెళ్ళినారు. కాని, వారి యాశ్చర్యమునకు మేరలేని దృశ్యమును గాంచినారు.

నగేంద్రనాథుని కుర్చీలో అనంతనారాయణ కూర్చుండియున్నాడు. „ ఓహో! అనంతనారాయణయ్యర్! ఏమి విశేషములు? ” అనినాడు—

„ అయ్యే! ఏమియును లేదు. మీకు సాహాయ్యకరముగ నుండు విషయములు కొన్ని మాట్లాడుటకు వచ్చియున్నాను.”

అనంతనారాయణప్రక్క తాళము పగులగొట్టబడిన సూట్ కేసును నగేంద్రబాబు, గిరీశుడు కూడ చూచినారు.

„ సోమసుందర చెట్టిగారు వజ్రాభరణములతో నీకేమైన సంబంధము కలదా?” యని నగేంద్రనాథుడు ప్రశ్నింపగా, అనంతనారాయణ „ఏమియు లే” దనినాడు—

„ లేకపోయినచో మోహన్ విల్లా సమీపమునకు నీవు వచ్చుటకు కారణమేమి? ”

„ అది చెప్పుటకేకదా నే నిప్పు డిచ్చుటకు వచ్చినది. నిన్న నే నచ్చుటకు విమానములో వచ్చుట నీవు చూచియుందువు.”

„ ఆఁ! చూచినాను.”

„ నాతో నా అసిస్టెంటు శేఖరుడు, మఱొకడు గోవిందరా మను వాడు నున్నారు.”

„ అవును. ”

„ గోవిందరాము జైలుగేటుదగ్గరనే మీనను కారులో నెక్కుటచూచి, నేనును వారి ననుసరించినాను. గిరీశుడు వైద్యనాథను కొట్టి ముందుకు వెళ్ళినాడు. రెండవకారు ననుసరించుటవలన నతడు తిరువత్తియూరుకు పోయినాడు. అలిమేలు పొలములోనికి మీనను తనకారును -

పోనిచ్చినాడు. గోవిందరామును వివిధముల హింసించి, యాతని నొకవృ క్షమునకు వ్రేలాడదీసి, వెడలిపోయినాడు. వానిని నేను రక్షించి విమానములో నెక్కించుకొని బయలుదేరి, మార్గములో వైద్యనాథను కారు వాని నాపి, వానిని కొట్టి, తా నాకారునెక్కి మోహన్‌విల్లాకు బయలుదేరినాడు.

“ రాత్రి ఎనిమిది గంటలనుండి ఆయడవిలో కదలిక పుట్టినది. వైద్యనాథను, మీానను కాప్పించినారు——”

“ నేనో ”

“ నిన్ను చూడలేదు. అయితే నీశిరముపై నైనగాయము రాత్రి తగిలినదా? నేను వైద్యనాథనుతో కలియుబడిన సమయమున మీానను సూట్‌కేసుతో పారిపోయినాడు. టెలిఫోనుగైడ్ చూచి సూాంట్‌రోడ్డులో 183 వ నెం॥ భవనమున మీానను ఆఫీసున్నదని తెలిసికొని, ఉదయమున నచ్చుటకు వెళ్ళినాను. మీానను కనబడలేదు.”

“ చూచియుండవు. ”

“ సూట్‌కేసు చేతబూని గదినుండి యీానలకు వచ్చిన వైద్యనాథనును చూచి సాచి రెండుకొట్టి సూట్‌కేసు తీసికొని చరచర క్రిందికి దిగి, మరల నతడు వచ్చునని యనుమానించి తలుపుప్రక్క పొంచియుంటిని. ఎవరో మరొకడు బ్రౌన్‌సూట్ ధరించిన వా డీనలకు వచ్చినాడు. వానిని యీాడ్చి గ్రుద్దుసరికి స్లైడ్ కాలువలో పడినాడు. నేను కారునెక్కి వచ్చుచుండగా నతడు మరల వెంబడించుటచే క్లబ్బుదగ్గర ఆగి. వెనుకవైపున నావలకుబోయి నొక గారేజీలో నీసూట్‌కేసు బ్రద్దలుకొట్టుచుండగా తలుపుసందులలోనుండి వైద్యనాథను తొంగిచూచినాడు-సూట్‌కేసులో నగలు లేవు. అది చూచి వైద్యనాథను వెడలిపోయినాడు.”

ఇట్లని యతడు లేచినాడు. మరి అయిదు నిమిషములు అనంతనా

రాయణ నుంచుటకు నగేంద్రబాబు లేచినాడు. ఒక్కత్రుటిలో అనంత నారాయణ మాయమైనాడు. ‘ గిరీశా! ’ అని నగేంద్రనాథు డనునంత లో గిరీశుడు తలుపులను దాటి మరుక్షణముననే తూలి లోపల పడినాడు.

“ తలుపుప్రక్క పొంచియుండుటనుగూర్చి యిప్పుడే చెప్పితిని కదా! ఇంతలోనే మరపా” యని పలికి అనంతనారాయణ వెడలి పోయినాడు.

తూలిపడిన గిరీశుని చూచి “ బాగున్న ” దనినాడు నగేంద్ర బాబు. గిరీశున కర్థము కాలేదు.

పదునెనిమిదవ ప్రకరణము.

ముకుందలాలెవరు

గిరీశుడు, అనంతనారాయణ యచట విడిచి వెడలి పోయిన సూట్ కేసులోని కాగిసంచుల నొక్కటొక్కటిగ తీసినాడు. నగేంద్ర బాబు వానిని వాసన చూచి, “ ఇవి మట్టివాసన వెదజిమ్ముచున్నవి. అయిదు వత్సరములకు పూర్వమే గోవిందరాము నగలను తొలగించి, మరొకచో భద్రము చేసికొని, భూమిలో నీకాళీ సూట్ కేసును పాతి పెట్టి, యీరహస్యమే అలిమేలు పొలములో మీనను చెప్పి యుండు ను. ఇతకు అనంతనారాయణకు గోవిందరాము మరణముతోగాని, మీనను మరణముతోగాని సంబంధ మేమియు నుండదు. సూట్ కేసు మీననుకడ నుండి తీసికొనుటకు ప్రయత్నించిన వైద్యనాథనే మీనను ను హత్య గావించినాడు. ఈవలకు వచ్చి, వీనిచే దెబ్బతినినాడు. ఆఫీసు నుండి యీవలకు బ్రౌన్ సూట్ లో వచ్చినది ముకుందలాలై యుండును.

నిన్నరాత్రి గోవిందరాము-అనంతనారాయణకు తెలియకుండ మోహన విల్లాకే పారిపోయి యుండెను. చెట్టియూరతడు జైలులో నున్నపుడే ఏ పదివేలో యిచ్చెదనని కబురంపియుండునని యనుమానింపవచ్చును. చెట్టియూరు చక్కగా నాటక మాడుచున్నాడు. నగల నేక్షణమునవో యతడు చేజిక్కించుకొనుటకు చూచుచున్నాడు. అతనికి దక్కకుండ చేయుటకు అనంతనారాయణ సంసిద్ధుడై యున్నాడు. "గిరీశా! ముందుగా రామోనాను పిలుచుకొనిరమ్ము, ఈరహస్యమును త్వరలో భేదింత"మనినాడు.

గిరీశుడు పిలువగా రామోనా వచ్చినది. నగేంద్రబాబు "రామోనా! కొన్నిప్రశ్న లడుగదలచినాను. సత్సమాధానముల నీయగోరెద" ననినాడు—

"సిద్ధముగా నున్నా"నని రామోనా చెప్పినది.

"నీవు ఆఫీసుకు నేటియుదయమున నెన్నిగంటలకు వెళ్లినావు?"

"8—45 లకు"

"ముకుందలాలుకూడ అప్పుడే నిన్ను కలిసికొన్నాడు, అతనికి-మిాగను హత్యకు నేమైన సంబంధ ముండునా?"

"లేదు-ఉండదు-అసంభవము."

"నీవు నీగదిలో టైపుచేయుచుండగనే-మిాగను గదిలో సంభాషణ వినిపించినదా? అప్పుడే నీకు భీతి కలిగినదా?"

"లేదు. పిస్తోలు శబ్దము విన్నపిదపనే నేను భయకంపితనైనాను—"

"అసత్యము. నీవు టైపుచేయుచున్న అర్థములేని వాక్యములుగల కాగితముల చూచినాను. నీకు మొదటి నుండియు భయముగ నున్నది. అంతయు చెప్పుము. అన్యత మాడిన లాభము లేదు."

"నీవు చనిపోయినావని తలచితిని."

"నీకెవరు చెప్పినారు? ముకుందలాలు చెప్పినాడా?"

రామోనా సమాధానము చెప్పలేదు. అతడే చెప్పియున్నచో-గతరాత్రిమున నతడుకూడ మోహన్‌విల్లా ప్రక్కనున్న యడవికి వచ్చియున్నాడన్నమాట. అయితే మీనను హత్య చేసినది ముకుందలాలేయని, అతని నరెస్టు చేయుమని పోలీసులకు చెప్ప దలచినాను."

"అసంభవము. అతడు హంతకుడు కాడు."

"నీవు నాతో నిజము చెప్పుట లేదు. నాతో నీవు పోలీసుస్టేషనుకు రావలసియుండును."

"నే నేమియు తప్పు చేయలేదే."

"నీకు-ముకుందలాలుకు-వైద్యనాథనుకు-మీననుకు- గోవిందరాముకు-యీనగల చౌర్యములో భాగమున్నది. నీవు దొంగవస్తువులుకొని యిన్సూరెన్సు కంపెనీల కిచ్చి బహుమానముల పొందెడిదానవు. నీకు రాయపురములో నొక యిల్లున్నది. అచ్చట నీపేరు రోజారియో, అవునా?"

"దానిలో తప్పేమి? లాభకరమైన పనియే గదా?"

"ఇన్సూరెన్సు కంపెనీలవారికి నగలు దక్కుచుండుటవలన కేసు రాలేదుగాని, లేనిచో నీవుకూడ గోవిందరామువలెనే - ఈరోజారియో వృత్తాంతము ముకుందలాలుకు కూడ తెలియదుగదా? నీవు సంవత్సరమునకు పూర్వము ఇంపీరియల్ యిన్సూరెన్సు కంపెనీకి యిన్‌క్వయిరీ ఏజంటుగా పనిచేసితివి కాదా? ఆకంపెనీ సోమసుందరచెట్టియారుకు నగలతాలూకు సొమ్ము నిచ్చినారు. ఈనగలు చేజిక్కించుకొని, కంపెనీనుండి బహుమానము స్వీకరించుట నీతలంపు. రామోనా! నీవు చాల తెలివి తక్కువపిల్లవలె ప్రవర్తించుచున్నావు. గోవిందరాము తుదకు మోహన్‌విల్లాకే పోయి-యచ్చటకు దగ్గరగా నున్న అడవిలో చనిపోయినాడని తెలియునా? మీనను హత్యాపరాధమున నీవుకూడ బాధ్యు

రాలవు. ముకుందలాలే నేను వైద్యనాథనుచే కొట్టబడినానని చెప్పి యుండెనని—"

"అవును. ఆతడే చెప్పినాడు."

"అవును. అట్లే యూహించినాను. రాత్రి అడవిలో నేను-మరొకవ్యక్తి-మీనను-వైద్యనాథను తప్ప మరెవరు లేరు. అందుచే వైద్యనాథనే ముకుందలాలు. సందేహము లేదు. రెండుపేర్లతో రెండువేషములతో నతడు మిమ్మాదరను మోసగింప బూనినాడు."

"అసంభవము. వైద్యనాథను ముకుందలాలు నొక్కరే యగుట కల్ల. అసంభవము."

"సంభవము. రామోనా! ఉదయమున నిన్నాతడు 8-45 లకే కలిసికొని యున్నను. అప్పటినుండి నేను వచ్చువరకు జరిగినది చెప్పుము."

రామోనా చెప్పినది-నగేంద్రనాథు డిట్లనినాడు—

"నీవు వెళ్లి ఆముకుందలాలుతో-ఆపే రెందులకు? వైద్యనాథనుతో నతనిని ఉరికంబ మెక్కించుటకు తగిన సాక్ష్యము నాకడ నున్నదని చెప్పుము."

"నేను వెళ్లవచ్చునా?"

"ఆహా!"

రామోనా వెడలిపోయినది—

"అమెను నే ననుసరింపవలెనా?" యని గిరీశు డడుగ నగేంద్రబాబు "అవసరము లేదు. అనంతనారాయణయే యాపని చేయును. మనము సోమసుందరచెట్టియారుగారితో కొంతపని చేయుదము."

పందొమ్మిదవ ప్రకరణము.

మోసము

డిటెక్టివు నగేంద్రనాథుడు, గిరీశుడును పల్లావరమున మోహన్ విల్లా చేరినంతనే పల్లావరము పోలీసుసబిన్‌స్పెక్టరు జీవరత్నంనాయుడు కన్పించి “ గుడ్ మార్నింగు బాబూ! మరొక విచిత్రము!” అనినాడు—

“ గోవిందరాము హత్యగావింపబడినాడా?”

“ ఏమో బోధపడుటలేదు. అతని మృతకళేబరము యీభవన ముఖప్రక్క నున్న అడవిలో కాన్పించినది. డాక్టరు పరీక్షచేసి గుండె లాగిపోవుటవలన (Heart failure) చనిపోయి నాడని నిర్ధారణ చేసినాడు.”

నగేంద్రనాథుని జేబులో గిరీశుడు తెచ్చియిచ్చిన వైనుగ్లాసు, మందుసీసా ఉండుటచే డాక్టరు చెప్పినది సత్యముకాదని తలంచి “పాపము! అతడు నిన్నరాత్రి కేవలము ఒక పెద్దమనుష్యునకు అననుకూలమైన స్థలములో చనిపోయినాడు.” అనినాడు—

“ మీకీవిషయమై యేమైన తెలియునా? ”

“ కొంచెముగ తెలియును. రమ్ము. ఒకసారి సోమసుందరచెట్టియారును చూచి వత్తము.” అనినాడు నగేంద్రనాథుడు.

ముగ్గురును భవనములోనికి వెళ్లినారు. సోమసుందరచెట్టియారు వదనము వెల్లదనము నొందినది. వారిని కూర్చుండ నియమించి “మిస్టర్ జీవరత్నంనాయుడు ! ఏమైనది? నేను చాలభయపడినాను. గోవిందరాము నన్ను చంపుటకే వచ్చునని తలంచితిని. తుదకతడు హత్యగావింపబడుట మహాదాశ్చర్యకరముగ నున్నది.” అనినాడు.

“ అతని స్నేహితులను గూర్చి దరియాప్తు చేయుచున్నాము. గోవిందరాము గుండె లాగిపోవుటవలన మృతి నొందెనని డాక్టరు స్థిరప

రచినాడు. నేను వెళ్ళివచ్చెద. " నని సబిన్‌స్పెక్టరు వెడలిపోయినాడు

" మీరు వచ్చినపని యేమి? " మని సోమసుందరచెట్టియారు నగేంద్రనాథ గిరీశులను విసుగుదలతో ప్రశ్నించినాడు. నగేంద్రనాథు డిట్లనినాడు—

" అట్లయిన బురదలోనుండి ప్రమాదము లేక బయటకు వచ్చినావు చెట్టియార్! "

" నాకు నీమాటలు బోధపడుట లేదు."

" అట్లయిన విను. గోవిందరాము మొన్నరాత్రి నాగదిలో మృతి నొందినాడు. నీవే ఆతని మృతకళేబరము నెత్తుకొని వెళ్ళి-తోట ఆవల పారవైచినావు. "

" నీకు మతిపోయినదా? బుద్ధి పెడదారిని బట్టినదా?" యని చెట్టియారు గర్జించినాడు.

" నాకు కాదు మతి పోయినది. నీవు నీకేసు నాచేతిలో పెట్టి-నీదారిని నీవు నడచుట-యీ రెండువైపుల వాడిగలకత్తివలె ప్రవర్తించుట-చూచి నేను భరింపజాలను. సూర్యోదయము. అసత్యము లాభకరము. మొన్నరాత్రి గోవిందరాము నీగదికి వచ్చుట-నా అసిస్టెంటు గిరీశచంద్రుడు చూచినాడు. పోనీ, మీరిసి చూచి జ్ఞప్తికి తెచ్చుకొనుము " అని యతడు వైనుగ్లాసు, మందుసీసాలను చూపినాడు. చెట్టియారు క్రోధాగ్నిని గిరీసునిపై కురిపించి. " అట్లయిన " అనునంతలో నగేంద్రనాథుడు కఠినముగ " చాలు-వినుము" అనినాడు—

" చాలు, నీ వికి నాకేసులో పని చేయ నక్కర లేదు, వెంటనే యిటనుండి వెడలిపో, నీకెంత యీయవలెనో యాతకు బిల్లు పంపుము."

" బిల్లుమాట కేమి వినుము."

" ఇదిగో ఆట్టే సంభాషించకుము. నీకు చెక్కు వ్రాసి యిచ్చు

చున్నా" నని చెట్టియారు, లేచి, డ్రాయరులోనుండి చెక్కుబుక్కు తీసి నాడు. నగేంద్రబాబు లేచి యిట్లనినాడు.

" చెట్టియార్? నీవు పెద్దమనుష్యుడ వనుకొన్నాను. పక్కా మాదర్చోదువు-వెధవవు. "

" ఏమది? నన్ను వెధవనని తిట్టెదవా? నీపై పరువునష్టము దావా తెచ్చెదను—"

నగేంద్రనాథుడు నిజముగా కేసు వదలివేసియుండునుగాని తన్ను నిర్దయుడై కొట్టిన వైద్యనాథునిపై కసి- మీనానుహత్య - యీ రెండును కేసువదల వలదని యాతనిని ప్రేరేపించినవి. ఆతడు కుర్చీలో కూర్చుండి యిట్లనినాడు—

" నీవు నామాట వినుట లేదు. ఈసాక్ష్యముతో గోవిందరాము ను నీవే నాగదిలో విష మిచ్చి చంపినావని నిన్నురికంబముపై కెక్కింతును వదలను నాకడ నాటక మాడకుము. మొన్న ఉదయమున గోవిందరాము జెయిల్ నుండి విడుదల గావింపబడినాడు. జైలులో నున్నపుడు నీఏజంట్లను పంపి యాతనిని భ్రమపెట్టినావు వినుము. ఆతనిని జెయిలుదగ్గర మీనను మారువేషమున కలిసికొని కారులో నెక్కించుకొని తిరువత్తియూరు హైరోడ్ ననున్న అలిమేలు పొలములోనికి దీసికొనిపోయి, ఒకచెట్టునకు ఉరిత్రాడు తగిలించి వెడలిపోయినాడు. అనంతనారాయణ యనునతడు గోవిందరామును విడిపించి, తన విమానములో నెక్కించుకొని మొన్నరాత్రి పల్లావరము వచ్చినాడు. ఆతని కన్నులలో నిసుక చల్లి గోవిందరాము నీగదిలోనికివచ్చి-చనిపోయినాడు. ఆతని మృతకాయము నెత్తుకొని నీతోటగోడ యావల పారవైచినావు. ఇది జరిగినది. గిరీశా! సూట్ కేసు తెమ్ము."

చెట్టియారు మాటాడలేదు. గిరీశుడు కారుదగ్గరకు వెళ్ళి సూట్ కేసు తెచ్చి, బల్లపై పెట్టినాడు

" నానగలు! " అని చెట్టియారు లేవ బోయినాడు.

" లేవ నక్కరలేదు. కూర్చుండి సాంతముగ వినుము. మొన్న రాత్రి నీభవనము ప్రక్కనున్న యడవిలోనికి యీసూట్ కేసుకొరకు నలువురు వచ్చినారు. కృష్ణమీనన-వైద్యనాథను - అనంతనారాయణ - నేను వైద్యనాథను నాశిరస్సుపై కర్రతో కొట్టి స్మృతిహీనుని గావించినాడు. వైద్యనాథను అనంతనారాయణ దెబ్బలాడుచుండగా మీనను చెట్టుమొదట పాతిపెట్టబడియున్న సూట్ కేసును తీసికొని పారిపోయినాడు. అతడు నిన్న ఉదయమున మదరాసునకు వచ్చి-మౌంట్ రోడ్డులోనున్న తన ఆఫీసునకు సూట్ కేసును దీసికొని వెళ్లి - వైద్యనాథనుచే హత్యగావింపబడినాడు. "

" హత్య ! " అనినాడు చెట్టియారు—

" అతనినుండి దీని ననంతనారాయణ తీసికొనిపోయి, నాకు తెచ్చి యిచ్చినాడు. "

" అట్లయిన నతడే నగలను తీసికొనినాడా? "

" అనంతనారాయణకు నీనగలకు సంబంధమేమి? "

" అయిదు సంవత్సరములకు పూర్వము నాకడ కరుదెంచి, " గోపాలస్వామికి చెందిన రెండు విలువైన నీలములను తిరిగి యిచ్చివేయు మని యడిగినాడు. "

" అవి నీ కెట్లు వచ్చినవి? "

" నేను కొన్నాను— "

" దొంగతనముగా కొనియుందువు. సరే ! నిన్నుకలుసుకొని, అనంతనారాయణ అనీలముల నిచ్చినచో నేమైన సొమ్మిచ్చెద నని నాడా? "

" సామ్మా! ఇరువదినాల్గు గంటలవ్యవధిలో వానిని తిరిగి యీయనిచో ఖూనీ చేసెదనని బెదరించినాడు. "

“ సరే! ఈచౌర్యమే నిన్ను రక్షించినది. ” అని యాత డాసూట్ కేసులోని ఖాళీసంచుల నీవలకు తీయుసరికి-విరాశుడై, కళావిహీనమైన ముఖముతో చెట్టియూర్ “ఈసారి నానగల నెవ్వ రపహరించినారు? అనంతనారాయణయా లేక వైద్యనాథనా?”

“ ఇరువురునుకూడ కాదు—” అని నగేంద్రనాథుడు లేచినాడు.

“ నగేంద్రబాబూ! నాయపచారము మన్నింపుము. నానగల నెట్లైన సంపాదింపుము—”

“ చెట్టియూరు! నీవు నాతో చెప్పక కొన్నిపనుల చేసినావు. జైలులో నున్న గోవిందరాముని కేపదివేల రూపాయలు యిచ్చెదనని కబు రంపినావు.”

“ అవును—”

“ అది నాతో చెప్పినచో జైలుగేటుదగ్గర నుండియే వానిని మోహాన్ విల్లాకు రప్పించియుందునుగదా! అతడు—అయిదువత్సరములకు పూర్వము నీయింట చౌర్యముజరిగిన పిదప అరగంటయైన నీయాభరణము లీసూట్ కేసులో నుండలేదు. అతడు వేరొకచో దాచి యీకాళీసూట్ కేసు నాచెట్టు క్రిందనే పాతిపెట్టినాడు. ఆరహస్య మతనితోనే నశించిపోయినది. చనిపోవునపుడు నీతో నేమియు చెప్పలేదా? ”

“ లేదు. అర్థముకాని పరిహాసవాక్య మది.”

“ ఏమది? ”

“ నగలు సెంట్రల్ జెయిలులో తన గదిలో నున్న వనినాడు-


“ కొంప మునిగినది. వెంటనే జైలుసూపరింటెండెంటుకు నేను కారులో వచ్చుచున్నానని, గోవిందరాము బంధింపబడి యున్నగది తుడువవలదని కడుగ వలదని చెప్పుము.అయిదువత్సరము లాస్థలమునుగూర్చి గోవిందరాము జ్ఞాపక ముంచుకొనజాలక గూఢమైన సూత్రముగా నెచటనైన వ్రాసియుండక పోడు.”

ఇట్లని నగేంద్రనాథుడు, గిరీశుడు కారునెక్కి వెడలిపోయినారు

సోమసుందరచెట్టియారు టెలిఫోనులో మాట్లాడినది కిటికియావల నిలువబడి అనంతనారాయణ విని, తనలో తానే నవ్వుకొని, సిగరెట్టు నంటించి, తిన్నగా శంకరవిలాస్‌హోటలుకు పోయి, తనగదిలో కూర్చుండి, యిట్లు తలపోసినాడు—

« మీానను ఆఫీసుగదికి నిన్నటి యుదయమున వెళ్ళినపుడు గోవిందరాముకడ నుండి నేను తీసికొనిన పదిరూపాయలనోటు జార విడిచినాను గదా! ఆనోటుపైనున్న « పాలలో నీరు కలిపి, రెండుజోన్నుల కాఫీ చేయుమని యున్న యర్థము లేనివాక్యమును చదివి వైద్యనాథన దాని యర్థ మేమైన నున్నచో తీసి, మరల యడవిలోనికి పోవును జైలులో గోవిందరాము గదిలోకూడ నీరహస్యమే వ్రాయబడి యుండను. ఇరువురు వ్యాఖ్యానానంతరము నగ లున్నచోటును కనుగొన గలిగినచో— ఆసమయము కనిపెట్టి తటాలున నచ్చట వ్రాలి యాయాభరణముల గొంపోవలయును. ''

ఇట్లు తలపోసి, యతడు శేఖర్‌ను పిలిచి « నీవు జాగ్రత్తగ అ యడవి ప్రక్కనే తిరుగుచుండుము. ఇరువురు వత్తురు. ఒకడు వైద్యనాథన్-రెండవవాడు డిటెక్టివు నగేంద్రనాథుడు. నేను కిటికీచెంత కూర్చుని రోడ్డువైపు చూచుచుందును. '' శేఖర్ వెడలిపోయినాడు.



ఇరువదియవ ప్రకరణము.

తిన్నయింటి వాసములు లెక్కించుట.

డిటెక్టివు నగేంద్రనాథుని యింటినుండి రామోనా యీవలకు వచ్చినది. ఆమెహృదయము సహస్ర సందేహ పరిపూర్ణమై యున్నది. అస్వస్థచిత్తముతో నామె పరశువాకము ట్రాముల్లైను వరకును నడచి వచ్చి, ట్రామునెక్కి పెరియమెట్ కడ దిగిపోయి, తనయింటికి వెళ్ళినది. ఆమె కిప్పు డొక్కవిచారము మాత్రమే మిగిలినది. ఆరులక్షలరూపా యలనగలు తనకు దొరకలేదు గదాయని గదితలుపు తెరచి లోనికేగి యామె కుర్చీలో కూర్చుండినది—నగలు అంతవరకు దొరకలేదని నగేంద్రబాబు మాటలవలన బోధపడినది. ఆమె యెదుటగోడపై నున్న పటము వంకరగ నుండుట చూచినంతనే ఆమెయొడలు ఝల్లు మన్నది. హంతకుడైన వైద్యనాథను తనగదికడకు వచ్చి, యొకచీటి నచ్చట నుంచెనని గ్రహించినది. తాను పనిచేయుచున్న ఆఫీసులో నాటియుదయమున జరిగిన మీానను హత్యాసందర్భమున సి. ఐ. డి. యిన్‌స్పెక్టరు శ్రీనివాసను దరియాప్తు చేయుచుండు నని తలంచి, యాపటము వెనుక నున్న చీటి సూచుకొని, తలుపుకు గొళ్లెము వైచి, మేడపైకి వెళ్లు చుండగా శ్రీనివాసను మేడ మెట్లెక్కుచుండుట చూచినది. అతడు రామోనాగదిలోనికి వెళ్లగనే భయకంపితమైన రామోన చరచర క్రిందికి దిగిపోయినదిగాని, సరిగా గదిదగ్గరకు వచ్చుసరికి శ్రీనివాసను తల నటు త్రిప్పి ఆమెను చూచినాడు.

రామోనా క్రిందికి దిగి, యొకటాక్సీని పిలిచి వెడలిపోవుసరికి శ్రీనివాసను క్రిందికి దిగి వచ్చినాడు. వెంటనే ఆమెనుగూర్చిన వర్ణన టెలిఫోనులో నన్నిపోలీసుబీటులకు అంద జేయబడినది. రామోనా మౌంట్‌రోడ్డులో నాగి, యొకషాపులోనికి వెళ్ళి ఎఱ్ఱనిటోపీగొని-యుం

తకు మున్ను ధరించినది పారవైచినది. మరొకటాక్సీ నెక్కి-మైలాపూరు లో దిగి- ‘ 46 లజ్ చర్చిరోడ్డు’- వరకు నడచి వెళ్ళిపోయినది. ఆమెకు తలుపు దగ్గరనే ముకుందలాలు కాన్పించి “ రమ్ము ” అనినాడు.

హంతకుడు-ముకుందలాలు - కాదు వైద్యనాథనని తెలిసియు, నగేంద్రిబాబు సలహా వినక నగలమీది యాశచే రామోనా యచ్చటికి వచ్చి, లేని ధైర్యము తెచ్చుకొని “ ముకుందలాల్!” అనినది.

“ అవును. ఏమి రామోనా! ఆఫీసు సంగతు లేమి? ”

“ ఏ మున్నవి? హత్యతో ఆఫీసు మూయబడినది. మీననును వైద్యనాథను చంపినాడుగదా! ”

“ అవు నట్లే తలచినాను. ”

“ అట్లయిన నగ లేమైనవి? ” అని రామోనా యడిగినది. అత డిట్లు చెప్పినాడు—

“నగలు మీనను దగ్గర లేవు. సూట్ కేసు దొరకినది. కాని, యందలి నగ లుంచుకొను తోలు సంచులు కాళీవి. ”

రామోనా తానా సూట్ కేసును, నాటియుదయమున నగేంద్రినాథుని యింట చూచినట్లు జ్ఞప్తికి తెచ్చుకొని “ అవి పోయినట్లేనా? ” యని ప్రశ్నించినది.

“ రామోనా! నిన్ను విశ్వసింప వచ్చునా? ”

“ నే నేమి యపచార మొనర్చినా నని నీ వట్లు ప్రశ్నించుచున్నావు.”

“ అట్లయిన రమ్ము. ఇదిగో గోవిందరాము పదిహూపాయలకాగితముపై వ్రాసిన వాక్యము-“ పాలలో రెండుఔన్సుల నీరు కలిపి కాఫీ చేయుము” దీని దీనియర్థముకొరకు విశ్వప్రయత్నము చేసినాను. నీరు అనుమాట మరచిపోకూడదు. రెండు అనున దొకటి. సోమసుందరచెట్టియారు తోటలోనుండి చిన్నకాలువ ప్రవహించుచున్నది. దానిపై

నొకవంతెన కలదు. దానికి నాలుగుస్తంభము లున్నవి. రెండవస్తంభము కడ యీనగలు దాచబడినవి. ఇరువదినాల్గు గంటలలో వీనిని తేగలను కాని, నీసాహాయ్య మవసరము. ”

రామోనా బదులు పలుకలేదు. ఆమెహృదయములో నగ లున్న తావు తెలిసినందున వానిని తానే చేజిక్కించుకొనవలె ననెడి యాశ యొక వంక పీడింప, మరొకవంక నతడు తన్నుగూడ చంపునేమో యను భీతి జనించి, బాధింప సాగినట.

“ రామోనా ! ఏమట్లు సంశయించుచున్నావు. నేనే వైద్యనాథ ను నని తెలిసినదా? ”

“ అవును. నగేంద్రనాథుడు—”

“ ఆఁ! నగేంద్రనాథుడు బ్రతికియున్నాడా? ”

“ ఆహా! అతడు ని న్నురికంబములకు పంపగల సాక్ష్యము తన కడ నున్నదని చెప్పినాడు—”

“ ఏమీ? ఇంక నేమని చెప్పినాడు? ”

“ .... లేదు—”

భయంకరమూర్తియై యతడు ముందుకు వచ్చి యాసుకుమారి కంఠమును నొక్కి- “ చెప్పలేదా? యని గ్రోసినాడు. రామోనా క్రింద బడిపోయి తన కాహంతకుని చేతిలో మరణము ప్రాప్తించునని భయపడియు, తెలివిగల దగుటచే “ భయము లేదు. ఆతనిని చంపినచో నీవు నిర్భయముగ నుండగలవు. అతనిని పల్లావరములోనే మోహన్‌విల్లా కడ రివాల్వరుతో చంపి, యా యాభరణముల గొనిరమ్ము. ”

“ ఇన్సూరెన్సుకంపెనీవారి ఏబదివేలరూపాయల బహుమాన మున కవకాశ మున్నదా? ”

“ లేదు. కాని దొంగవస్తువుల గొనుటకు నొజారియో రాయ పురములో నున్నదిగదా! ఆమె యిప్పుడు పార్కుటవునులో దేవరాజు

మొదలివీధి నున్నదట. ఆమెకు విక్రయింపవచ్చును. ''

“ ఆమె పాతిక ముప్పది వేలరూపాయ లిచ్చునా? ''

“ వైద్యనాథన్ ! సంశయమేల? ముప్పదియైదువేలరూపాయలు తీసికొందును. ''

“ అచ్చా ! నీవు యీనెంబరును పిలిచి సాయంకాలము అయిదున్నరకు అంతయు సిద్ధపరచినట్లు ఫోనులో చెప్పుము. ఆప్రకారము చేయుదును. లోపల గౌను లున్నవి. వెనుక ధరించినావే-ఆగౌను ధరించి ఎఱ్ఱటోపీని పెట్టుకొనియే వెడలిపొమ్ము. '' అని పదిరూపాయ లిచ్చినాడు.

రామోనా యీవలకు వచ్చి, యొక నిశ్వాసము విడిచి ఈదుర్మార్గునకు నగలను దక్కనీయను. నాకంఠము నులిమినందులకు ఉరికంబము లే ప్రాప్తించునట్లు చేయుదును. '' అని తలంచి, రామోనా టాక్సీ నెక్కి తిన్నగా పూనమల్లి హైరోడ్డుననున్న నగేంద్రనాథుని భవనము కడదిగి, తలుపు తట్టినది.

దుర్గాదేవి తలుపు తెరచి “ ఎవరికొరకు? '' అనినది—

“ అమ్మా ! నేను ఉదయమున వచ్చినానుగదా! నగేంద్రబాబు ఒక హంతకుని బంధించుటలో నన్ను సాయము చేయుమని కోరినాడు.''

“ కాని, బాబు గిరిశునితో నెచ్చటికో వెళ్ళి చాలసేపైనది. ఇంతలో తిరిగి రారు. ''

“ ఎంతసేపైనను నేను వేచియుండి మాట్లాడి తీరవలసిన జరుగురు విషయము. ''

“ సరే. అట్లయిన లోనికి రమ్ము. '' అని దుర్గాదేవి రామోనాను మేడమీదికి గొంపోయి నగేంద్రనాథునిగది ప్రక్క నున్న గిరీశుని గదిలో కూర్చుండ నియమించి, రొట్టెలు-కాఫీ యిచ్చినది. తనకొరకు పోలీసులు వెదకికొనుచు నగేంద్రబాబు భవనమునకు రారసియు, వైద్య

నాథను తా నచ్చటను న్న ట్లూహింపలేదనియు నూహించి రామో నా నిర్భయముగా నాఫలాహారము లారగించి కాఫీ త్రాగి, కొంతతడవు నిద్రించినది.

సాయంకాలము 5-30 గంట లైనది. తా నింక మెల్లగా బయలుదేరి యెట్లో పల్లావరము చేరుట యుక్తమా యని యోచించి, ఫోను నెంబరు నొక్కినది. వైద్యనాథను "హల్లో!" అనినాడు. అతని నమాంతముగా వంచించుటకే రామోనా నిశ్చయించుకొన్నది. ఆమె రాకలో గాని, యచ్చట నంతసే పుండుటలోగాని విశ్వాసము లేని దుర్గాదేవి నిశ్శబ్దముగ వచ్చి వినసాగినది. రామోనా యిట్లు మాట్లాడసాగినది—

"మార్గ మంతయు సుగమముగ నున్నది. వైద్యన్! నీవు చెప్పినావే! లావుపాటివా డని.ఆత డిప్పుడే మోహన్‌విల్లా ప్రక్కనున్న యడవిలోని కేగినాడు."

"ఏమి? హోటలులో నుండి అత డీవలకు వచ్చినాడా? నీవు చూచినావా?"

"ఆహా! చూచినాను."

"నగేంద్రనాథు డెక్కడ?"

"నగేంద్రనాథు డింటిలో లేడు. ఇంటికి కూడ ఫోనుచేసినాను."

దుర్గాదేవి యిది యంతయు విని సంభ్రమాశ్చర్య చకిత యైనది.

"ఎవరో వచ్చినారు ఎనిమిదిగంటలకు రోజారియో కడకు. దేవరాజ మొదలివీధి. పార్కుటవున్ 16వ నంబరు యిల్లు రమ్ము." అని రిసీవరును హుక్కు తగిలించినది—

"ఏమి యీ యబద్ధములు? నగేంద్రబాబు లేడని-ఎవరితో సంభాషించుచున్నా?" వని దుర్గాదేవి యడిగినది—

"వాడే-ఆహంతకుడు వైద్యనాథన్- మీనన్ అనువానిని చంపినాడు. వానినే బంధింపజేయవలయును. సాక్ష్యము లేదు-" అని

రామోనా ఏమేమో చెప్పబోవ ‹‹ చాలు చాలు ఇంక కట్టిపెట్టుము. ఈహంతకు లేమి? యీగొడవ యేమి? నిన్ను నగేంద్రినాథు డెప్పుడు ను హంతకులను పట్టు కొనుమని యెన్నడును పంపడు. నేను నిన్ను నమ్మను. నగేంద్రినాథుడు వచ్చువరకు నీ విట నుండవలసినదే. నేను నిన్ను విడిచి కదల'' నని యామె ప్రక్కనున్న కుర్చీపై గూర్చుండినది.

రామోనా తన కింకను సై మున్నదని, ఏడుగంటలు కాగానే దుర్గాదేవికి తగినపాఠము చెప్పి పారిపోవ నిశ్చయించుకొన్నది.

ఇరువదియొకటవ ప్రకరణము.

దొంగల గ్యాంగు.

నగేంద్రినాథుడు, గిరీశుడు కారు నెక్కి పల్లావరము దాటి పో కుండగనే-హోటలుదగ్గర నగేంద్రిబాబుకు సుపరిచితమైన ముఖ మొం డు కాన్పించినది. అది అనంతనారాయ ణయ్యరుది. అత డచట నుండు టవలన నింకను నగలవిషయమై యేదో పని చేయుచునే యున్నాడని- తలంచి, ‹‹ గిరీశా! ఆమలుపులో కారునుండి దిగి పోయి, చెరువుగట్టున నున్న దుబ్బులలో నెచటనో దాగికొని, అనంతనారాయణ విమానము పై నొక కన్నుంచుము. చాల తెలివి గలిగి మెలగవలయును సుమా. శేఖర్ కూడ యప్రిమత్తుడై యుండును. ఈలోపున నేమైన రిపోర్టు చేయవలసినచో సెంట్రిల్ జైలుకు చేయు '' మనినాడు. మలుపులో కారునుండి దిగిపోయి, గిరీశుడు చెరువుగట్టు మీదికి వెళ్లి యొకదుబ్బు ప్రిక్క కూర్చుండినాడు.

♦ ♦ ♦ ♦

చింతాద్రిపేటలో నున్న యొకహోటలులో వైద్యనాథను

కూర్చుండినాడు. అయిదుగురు హంతకులకు ధన మిచ్చెదనని- పదేసిరూపాయలు అడ్వాన్సుగా యిచ్చి త్రాగించి రహస్యముగ దాగొనినాడు. ఆనాడు యెట్లైన నగేంద్రనాథుని చంపుటకే యతడు కృతనిశ్చయుడాయెను. గడియార మేడుగంటలు కొట్టుటకు పూర్వము రామోనా ఫోనుచేసి ఆగిపోయినది. ఏడు కొట్టగనే హోటలు ప్రక్కనుండి లారీ ఒకటి బయలుదేరినది. పైకి చూచుటకు, బల్లలు-కుర్చీలు తీసికొని వెళ్లుచున్న ఫర్నిచరు లారీవలె కాన్పించినది. వైద్యనాథను అనుచరులు లోన కూర్చుండినారు.



సెంట్రల్ జైలు చే నగేంద్రనాథుకు జైలుసూపర్నెంటు హింగ్స్టన్ అనుమతి గొని-అసిస్టెంటు సూపరింటెండెంటు విల్సనుతో గోవిందరామున్న గదిలోనికి వెళ్ళి యంతయు వెదకినాడు. ఒకచోట "పాలలో రెండుఔన్సుల నీరు కలిపి కాఫీ చేయు" మని వ్రాయబడియుంట చూచి, యావలకు వెళ్లిదాని యర్థము కనిపెట్ట యత్నించినాడు. గంటలు కొలది శ్రమపడి వైద్యనాథను కనిపెట్టిన యారహస్యము నగేంద్రనాథుడు క్షణములో కనిపెట్టినాడు. ఇంతలో గిరీశుడు టెలిఫోనులో పిలిచి, వైద్యనాథను-అయిదుగురు అనుచరులతో వచ్చినాడని - అనంతనారాయణ విమానములో కూర్చుండి యున్న శేఖర్ కరచరణముల బంధించి, యావిమానములోనే లోనికి త్రోసి, యిర్వురు కా[illegible]గ నా విమానమునందే కూర్చుని యున్నారని చెప్పినాడు.

" సరే. ఆ నగ లున్నచోటును జాగ్రత్తగ చూచుచుందుము. మోహన్ విల్లా ననుసరించి ప్రవహించుచున్న కాలువ కొక వంతెన కలదు. నాలుగు స్తంభముల పైనరుసగా 1912 అని యుండును. 2 అని యున్న స్తంభముకడనే యా యాభరణములు గోవిందరాముచే భూస్థాపితము చేయబడి యుండును. నేనిప్పుడే మీనంబాకముపోయి, విమానములో

బయలుదేరి వచ్చెదను. ఏలనన ఒకవేళ ఆయాభరణములు అనంతనారా యణచే జిక్కినచో నేదేశమునకో అతడు వెడలిపోగలడు. జాగ్రత్తగ మెలగుము. ''

ఇట్టులని, నగేంద్రనాథుడు జైలుసూపరింటెండెంటు పర్మిషను తీసికొని ఒక తుపాకిని గొని, తన కారులో మహావేగముతో మీానం బాశము వెళ్ళి, విమానము నెక్కినాడు.

ఇరువదిరెండవ ప్రకరణము.

నగలమూట.

ఏడుగంటలు దాటి రెండునిమిషములు గడచినట్లు తన రిస్టువాచీలో చూచుకొనిన రామోనా కింక ఘొశలు తొందరచే మండిపోయినది. ఆమె లేచి, ఏబదివర్షముల ప్రాయముగల దుర్గాదేవిపై బడి-కొట్టి-గిల్లి-రక్కి క్రింద పడద్రోసి-ప్రక్కనున్న సైకిలు పంపును గిరనాటు వైచి-కర్టనుకు కట్టబడియున్న త్రాడుతో నామెను బంధించి-డ్రాయరు తీసి యందున్న రివాల్వరును తీసికొని వెడలిపోయినది. ఆమె తిన్నగా దేవరాజ మొదలివీధిలో తానదివరకె యద్దెకు తీసికొనియున్న 16వ నెంబరు గృహమున ప్రవేశించి, డ్రెస్సు మార్చుకొనినది. అరగంట క్రితము రామోనా, యిపుడు దొంగవస్తువులు కొను రొజారియోగా తయారైనది. అటనుండి యామె పల్లావరములోని సోమసుందరచెట్టియారుకు టెలిఫోను చేసి, ఆయాభరణముల నారాత్రి యొకనిచే పంపెదనని గవర్నమెంటుబాండ్లు- పోస్టాఫీసు సర్టిఫికట్లు- ఏబదివేలరూపాయల విలువైనవి యీయవలయునని చెప్పినది. ఈవిషయము పోలీసులతో చెప్పినచో గుండెలలో బాకుతో పొడిచెద నని బెదరించినది.

ఆమె చెప్పిన ప్రకారమే యా నగల నెల్లను సంపాదింప దలంచి యున్న సోమసుందర చెట్టియారు ఏబదివేల రూపాయల విలువైన శాంట్లను తీసి ఒక కవరులో నుంచి-టేబిలుపై నుంచినాడు.

తరువాత త న్నానాటి మధ్యాహ్నము కంఠము నులిమిన హంతకుని రాకకై రామోనా (రొజారియో) వేచి యుండ సాగినది.



అట గిరీశుని స్థితి దుర్భరముగ నున్నది. ఒకవైపున అనంతనారాయణను-ఒకమూలనుండి శేఖర్- ఒకవంకనుండి వైద్యనాథనును అనుచరులను వేచియుండుట దుస్సాధ్యము కాగా శేఖరును తాను చూచి చేయున దేమియు లేదని నిశ్చయించుకొని, తిన్నగా మోహన్‌విల్లా ప్రక్కనున్న యడవిలోనికి వెళ్ళినాడు. అతని ధైర్య మసమానము. వైద్యనాథను మరిముగ్గురు యనుచరులు తిన్నగా కాలువదగ్గరకు వెళ్ళి వంతెనను సమీపించినారు. వైద్యనాథను నీటిలో దిగి రెండవ స్తంభము కడ మోకాలిబంటి నీటిలో నిలిచి గునపముతో త్రవ్వసాగినాడు.తనతో రహస్య మసి నగేంద్రనాథుకు చెప్పినట వైద్యనాథను కంతకు మున్నే తెలిసెనే యను నాశ్చర్యమునకు లోనై, యానగలమూట నతడే దక్కించుకొను నేమో యని తాను రివాల్వరుతో వారి నరికట్టుట యుక్తమా, యయుక్తమా యని నిర్ణయించుకొనజాలక ఒక పొదచాటున కూర్చుండినంతలో టక్‌మని సైలెంటు పిస్తోలు పేలుట, దొంగలలో ఒకడు పడిపోవుట జరిగినది. దొంగలు అడవి ప్రతిధ్వనించునట్లు రివాల్వరులు ప్రేల్చసాగినారు. వైద్యనాథను ఆస్తంభముదగ్గర యేమియు కనబడక పోగా విసిగి, 1912 లో 2వ అంకెగల స్తంభము దగ్గర త్రవ్వి గోనెకత్తోలు సంచి నీవలకు తీసినాడు. ఆరులక్షల రూపాయల విలువగల యాభరణములు నం దున్నవి. వైద్యనాథను కన్ను లానందోజ్వలము లైనవి.

వెనుకనుండి యింతలో గిరీశుని బలమైన యొక చేయి పట్టుకొన్నది. గిరీశు నెత్తుకొని పోయి యావ్యక్తి వంతెన కావలప్రక్కనుంచి, “ గిరీశబాబూ! చిన్నపని చేయుదువా? ” యనినాడు. గిరీశుడు కన్నులదెరచి చూచినాడు-అనంతనారాయణ!

“ ఆహా! నీవు చెప్పినట్లు చేయుదును. ”

“ ఇక్కడనుండి నీవు రివాల్వరు పేల్చి వాని దృష్టి నిటు సారింప జేయుము. వైద్యనాథనుపైబడి యానగలమూటను సంగ్రహింతు ” నని అనంతనారాయణ యా యాధకారమున మాయమైనాడు. దొంగలు అడవిలోని ప్రతిమూలకు రివాల్వరుల గురిపెట్టి కాల్చసాగినారు. ఈశబ్దముల విని సోమసుందరచెట్టియారు పోలీసు సహాయముకొరకు మీాట నొక్కి టెలిఫోను చేసినంతనే భవనముయొక్క గోపురమున కున్నగంట మ్రోగ సాగినది. గిరీశుడు రివాల్వరు దెబ్బలకు గురి యగుదునని భయపడి వెనుకకు వెళ్ళి వెళ్ళి యాకాలువలో పడినాడు. అటనుండి రివాల్వరు పేల్చక వైద్యనాథనువంక చూచుచున్నాడు. అనంతనారాయణ పెద్దరాయి వైద్యనాథను ప్రక్క పడునట్లు విసరినాడు. వైద్యనాథను చేతిలోని తుపాకి ప్రేలినది. పర్వతమువలె వెనుకనుండి మీాదపడి అనంతనారాయణ వైద్యనాథను చేతిలోని నగలసంచిని లాగికొని పరుగెత్తినాడు. గిరీశుడు వాని ననుసరించినాడు.

అనంతనారాయణ విమానములో వైద్యనాథను అనుచరు లున్నారని గిరీశుడు జ్ఞప్తికి తెచ్చికొనినాడు. కాని చెప్పుట సాధ్యము కాలేదు. 'శేఖర్' అని అనంతనారాయణ పిలిచినాడు. బదులు రాలేదు. బదులు లేదని మైనను సంశయించి, ఆగక పరుగెత్తి విమానమును సమీాపించి నగలసంచి లోనికి గిరివాటు వైచినాడు. వెంటనే వైద్యనాథను అనుచరులు రివాల్వరులతో ఆహ్వానించినారు. వైద్యనాథను వచ్చి, యాన

గలసంచి తీసికొని, తనయనుచరుల కేవో చెప్పి తా నొక్కడు పారి పోయినాడు.

అనుచరులును మాయ మైనారు. అనంతనారాయణ యాలోచించి, శేఖర్‌ను పదిన్నరవరకు నచ్చటనే యుండుమని చెప్పి - « గిరీశా! రమ్ము. మనము మదరాసుకు పోవుద " మనినాడు. ఇరువురును బస్సు నెక్కి తిన్నగా పూనమల్లిహైరోడ్డున ఉన్న నగేంద్రనాథుని బసకుపోయి తలుపు తట్టినారు. సమాధానము రాలేదు.

నలుబది నిమిషములు గడచినవి—

నగేంద్రనాథు డున్న విమానము చెరువుగట్టుపై దిగినది. శేఖరును బాధించి తన విమానములోని పిలట్ జాక్సనుకు నప్పజెప్పి, కొన్ని రహస్యముల నతనికి తెలిపి తన భవనమునకు టెలిఫోను చేసినాడు.

———

ఇరువదిమూడవ ప్రకరణము.

రో ... రి యో.

గిరీశున కెప్పుడు సమాధానము రాలేదో-అప్పుడే యతడు జేబులోనుండి యతడొక తాళముచెవి తీసినాడు. అనంతనారాయణ తలుపు త్రోసినాడు. తలుపు తెరవబడియే యున్నది. లోని కేగి, యిర్వురును మేడమీదికి పోయినారు. అనంతనారాయణ ముందుగా చూచి, పగుగత్తి దుర్గాదేవి కరచరణములకు బంధింపబడి యున్న త్రాడును కోసి వైచినాడు.

« ఏమిది? ఎవ రిట్లు నిన్ను బంధించినా రమ్మా" యని గిరీశు డాత్రముతో ప్రశ్నించినాడు—

ఉదయమున వచ్చిన ఆదొరసాని పిల్లరామోహనా, ఇక్కడకు వచ్చి చాలసేపు కూర్చుండి టెలిఫోనులో యెవడో వైద్యన్ అట-వానితో మాట్లాడినది-రొజారియోకడకు రమ్మన్నది. 16 దేవరాజ మొదలివీధి. పాక్కటపును అని కూడ చెప్పినది. నేను బాబువచ్చువరకు నీవు వెళ్లుటకు వీలులేదని చెప్పినందున న న్నిట్లు చేసినది. ''

“ మిస్టర్! అనంతనారాయన్! అగదిలో ఉన్నవి సోడాలు. వలయుచో త్రాగు'' మని తల యిటు త్రిప్పిచూచు సరి కేడీ అనంతనారాయణ! అప్పుడే మాయ మైనాడు.

వెంటనే గిరీశుడు అనంతనారాయణ సమక్షమున దుర్గాదేవి అడ్రెసు చెప్పుటలోని తప్పును గ్రహించినాడు. ఫోను గణగణ మ్రోగినది. నగేంద్రనాథునకు అతడు వెంటనే జరిగిన దంతయు చెప్పినాడు. నగేంద్రనాథుడు— “ గిరీశా ! నే నిప్పుడే సి. ఐ. డి. యిన్స్పెక్టరు శ్రీనివాసనుకు ఫోను చేయుచున్నాను. నీవుకూడ దేవరాజమొదలివీధికి వెళ్లుము. నీకు జయము తప్పదు. మరల నాకు పల్లావరము పోలీసుస్టేషకు ఫోను చేయుము. '' అనినాడు.

గిరీశుడు వెంటనే మోటారుసైకిలు నెక్కి బయలు దేరినాడు—

అనంతనారాయణ మోటారుకారుకంటె వేగముగా దేవరాజ మొదలివీధికి పోయినాడు. కాని, యంతకుముందే వైద్యనాథ నచ్చట నున్నాడు. అతడు ఆచీకటిలో నాయింటి వరండాలో నిలిచినాడు. ఒక దిన్నె అర యున్నది. అచ్చటికి వెళ్ళి “ మిస్ రొజారియో ఉన్నదా? ” యని పిలిచినాడు—

“ ఆహా ! ఎవరది? వైద్యనాథన్! ఏదీ నగలమూట? ”

వైద్యనాథనుకు పోలీసు లెక్కడ తన్ను బాధింతురో యని హెచ్చు మధికముగ నూటచే నగ లున్నసంచి నాకిటికీ నుండి లోని కిచ్చి

నాడు. లోపలినుండి పెద్ద ప్యాకెట్టును చేతిలో పెట్టి, రహస్యముగా «ముప్పది యైదువేలు-లెక్క పెట్టుకొనుము.» అని వినిపించినది.

వైద్యనాథన్ ప్యాకెట్ చించినాడ్, కిటికీ మూసికొని పోయినది. ప్యాకెట్‌లో నన్నియు పాతవార్తాపత్రికలే, అతడు నిర్ఘాంతుడైనాడు—

«నన్ను కంఠము నులిమినందుల» కనుమాటలు—ఒక నవ్వు వినిపించినవి. వైద్యనాథన్ «రామోనా! దయ్యము!» అని యరచినాడు.

కాని రామోనా ఒక్క పొరపాటు చేసినది. లోపలి తలుపు తెరచుకొని యప్పుడే ప్రక్కవీధిలోనికి పరుగెత్తుట చూచి వైద్యనాథన్ «రాస్కెల్!» అని పరుగెత్తు నంతలో సాచి యొక్కటి కొట్టినాడు

ఎవరు? అనంతనారాయణ!

«అదిగో! ఆరాకాసి రామోనా తీసికొని పోవుచున్నది నగలు.» అనుసరికి వానిని సాచి మరియొకటి కొట్టి అనంతనారాయణ ఆమె నను సరించినాడు. రామోనా యద్దెకారు నెక్కి వెడలిపోయినది. ఆసమయమునకే గిరీశుడు,నల్వురు పోలీసులు-సార్జెంటు వచ్చినారు. గిరీశుడు క్రిందపడి లేచుచున్న వైద్యనాథనును సార్జెంటు వశము చేసి, అరదండముల తగిలింప జేసినాడు. పిదప జరిగిన దంతయు నగేంద్రనాథునకు టెలిఫోనులో చెప్పగా, నతడు గిరీశుని బయలుదేరి పల్లావరములో తన్ను సోమసుందరచెట్టియారు భవనమున కలిసికొనుమని చెప్పినాడు.

———

ఇరువదినాల్గవ ప్రకరణము.

ఆరులక్షలు విలువైన ఆభరణములు.

నగేంద్రనాథుని కోరిక ప్రకారము సింహబలుడైన పిలట్ జాక్సను తన విమానమును అనంతనారాయణ విమానము ప్రక్కనే ఆపి, శేఖర్ ను తనయెదుట కరముల బంధించి, కూర్చుండజేసి, రివాల్వరు చేత నుంచుకొని కూర్చుండినాడు. నగేంద్రనాథుడు సోమసుందరచెట్టియారు భవనమున నేదో చిత్రము జరుగునని భావించినాడు. అతడు వెళ్లి కిటికీలోనుండి ముందు లోనికి చూచినాడు. లోపల రామోనా కాన్పించినది టేబిలుపై ఆరులక్షలరూపాయల విలువైన వజ్రాభరణములు విద్యుద్దీపకాంతిలో ధగద్ధగాయమానముగ ప్రకాశించుచున్నవి.

నగేంద్రబాబు లోనికి వెళ్ళినాడు. నౌకరు వచ్చి ,, బాబూ ' మీరు వచ్చినారని చెప్పుదునా! '' అనగా ,, వలదు. వేచియుండు '! నని నగేంద్రనాథుడు సమాధానము చెప్పినంతనే యానౌకరు వెడలిపోయినాడు. నగేంద్రనాథుడు చెట్టియారు గదిలోనికి వెళ్ళినాడు. ,,ఒక్క నిమిష'' మనినాడు చెట్టియారు. ఏబదివేల రూపాయల విలువగల బాండ్లు రామోనా చేతిలో నున్నవి.

,, గుడ్ యీవెనింగ్ సర్ ! ''

,, నగ లెక్కడ లభించినవి! ''

రామోనా తాను నగేంద్రబాబు యింటికి వెళ్ళిన విషయము తక్క మిగిలిన దంతయు-ఏమేమి జరిగినది చెప్పినది.

,, అట్లయిన నీవు వెళ్ళిపోవచ్చును. కాని, మిస్టర్ చెట్టియార్ ! నీనగలు నీకు లభించినందున యిన్సూరెన్సుకంపెనీవా రిచ్చిన సొమ్ము వారి కిచ్చివేయవలసి యుండును. నీవు దానికి సమాధానము చెప్పవలెను.''

రామోనా వెడలిపోయినది. ఆమె హాలులోనికి వెళ్ళి నంతనే యేదో ఘర్షణ-అమె కెవ్వ్ మని కేక వేయుట వినిపించినది. నగేంద్రనాథుడు ముందుగా హాలులోనికి వెళ్ళినాడు. చెట్టియారు వెనుకనే వచ్చినాడు. గిరీశుడు బలాత్కారముగ రామోనాను పట్టుకొనినాడు. ఇన్‌స్పెక్టరు శ్రీనివాసన్ ఆమెచేతులకు సంకెలలు తగిలించినాడు.

ఇంతలో పెద్దనవ్వు వినిపించినది—

« ఏమ్ '' అని అనంతనారాయణ నవ్వి మాయమైనాడు. చెట్టియార్ తనగదిలోనికి వెళ్ళి చూచుకొనినాడు. నగలు లేవు.

« భయము లేదు. నీనగలు పోవు. అచ్చట మరొక డున్నాడు'' అని నగేంద్రనాథుడు, గిరీశుడు, చెట్టియారు చెరువుగట్టుకు వెళ్ళినారు. అనంతనారాయణ విమానము బయలుదేరి కుర్రుమని యెగిరిపోయినది.

జాక్సను ముందుకు వచ్చి « నగల నిచ్చియే వెళ్ళినాడు.'' అని యాసంచి నిచ్చినాడు.

చెట్టియారు ఆనగల నన్నింటిని చూచు కొనినాడు. అందు రెండు నీలములు లేవనినాడు.

« గోపాలస్వామి తాలూకు నీలము లవి. వాని నే యతడు గొంపోయినాడు. సరే.'' యని నగేంద్రనాథుడు గిరీశుని చూచి « ఆ రెండునీలములును గోపాలస్వామి చెట్టియారు నుండి దొంగిలింపబడినవి. అవి ఆతనికి పంపుటకే చెట్టియారు నిశ్చయించినాడు.



మూడవనాటి యుదయమున నగేంద్రనాథునకు గోపాలస్వామి చెట్టినుండి వేయిరూపాయల కొక చెక్కు పంపుచు నొక లేఖ వ్రాసినాడు. అది యిట్లున్నది—


నా నీలముల కనుగొనుటకై నియమింపబడిన అనంతనారా యణ అను డిటెక్టివుకు మీవలన చాల సాహాయ్యము జరిగిన దని వింటిని.

అతడు మౌంట్‌రోడ్డులోని 183 నెం॥ భవనమున హత్య చేసి వెడలిపోయిన వైద్యనాథనును చూచి యున్నందున సాక్ష్య మిచ్చుటకై యెప్పు డవసరమైన నపుడు రాగలడు.''

రామోనా అపూర్వ యైనది. ఆమె విడుదల పొందినది. వైద్య నాథనుకు ఉరిశిక్ష పడినది. ఇంపీరియల్ యిన్సూరెన్సు కంపెనీకి ఆరు లక్షలరూపాయలు చెట్టియారు తిరిగి యిచ్చినారు.

డిటెక్టివు నగేంద్రనాథబాబుకు ఫీజు అయిదువేల రూపాయలు ముట్టినది.

సమాప్తము.



ఇంపీరియల్ ప్రెస్, బాక్సుమేకర్సు, రాజమండ్రి.

బైకింగ్ గరల్.

గ్రంథకర్త:— జి. ఆర్. ఆర్. శేఖర్.

పేరును బట్టిగాని, యీనవలను సగము చదివిగాని డిటెక్టివ్ నవల
అనుకోలేరు. సాంఘికనవలని నిరూపించలేరు. ఇందు రెండున్ను సమా
నముగా ఒకే మోతాదుగా తాదుగా నడిచాయి. వేణు శంకరము స్నేహా
న్నిబట్టి చెడిపోతాడు. లక్ష్మి యతని ప్రేమికురాలు. కాకినాడలో సుం
దరం చిరంజీవులను దుంచేయున్నారు. ఆసుందరం సుందరమూర్తిని
జూచి శంకరం వలచి వేణు సహాయమున అపహరిస్తాడు. చిరంజీవిని
కాలుస్తాడు. సుదర్శనం చిరంజీవి స్నేహితుడు. ఇతడు కష్టేదారై పడ
రానిపాట్లు పడతాడు. పోలీసువారిపాట్లను పరిమితేలేదు. 'బైకింగ్ గరల్'
అనే పేరుతో లక్ష్మి సర్వత్రా తానై చిరంజీవిని. సుదర్శనాన్ని,
[illegible] పాడుకుంటూ, వేణు చందనాలకుంటూ, సమూల, భయాన, చూస్తూ
[illegible]జీవిని బ్రతికించి. సుదర్శనాన్ని, సుందరాన్ని విడిపించి, శంకరాన్ని
[illegible], కోర్టులో 'బైకింగ్ గరల్' అను పేరును సార్థక మేవిధంగా
దు నీ చదివి చూడుము.

వెల రూ. 1—0—0.

కలయువారు:—

కర్రా అచ్చయ్య అండ్ సన్,

[illegible]

రాజమండ్రి.

ప్రేమ జ్యోతి

అత్యద్భుత సాంఘిక నవలా రాజము.

గ్రంథకర్త :—కల్లూరి సుబ్బారావుగారు.

భగవానుడు తనశక్తిచే జగన్నాటకమున సృష్టిస్థితిలయంబు లను తెరలను గల్పించి కామక్రోధలోభమోహాదు లను పిన్నల నాతెరలకు గట్టి తన చిత్తము సరిచూచుకొని రంగమున నాట్యముచేయును. ఆప్రకృతిలో నెన్నో జ్యోతులు, నీతులు, రీతులు, జాతులు, గోతులుగూడ నిమిడియున్నవి. అందొక్కటి ప్రేమజ్యోతి. జ్యోతి యనినంతనే తేజంబని భ్రమనొందకుడు. మాప్రేమజ్యోతిలో ప్రణయగానము, ఆనందలీలలు, అష్టకష్టములు, అపరాధంబులు ఇమిడియున్నవి. గోపాలశర్మ సంసారగోష్ఠి, ధనార్జన కలను త్రివేణ్యోతులు, రంగారావు జీవితము నుండి నేర్చుకోదగిననీతులు, కమలా రంగారావుల ప్రేమజ్యోతిస్ఫులింగములు. కమల కష్ట యష్టకష్టములు, మల్లమాంబ అపరాధములు, తుట్టతుదను కమలా రంగారావుల ఆనందలీలలు, బాల్యవివాహ నిషేధము, వితంతువివాహప్రచారము. స్త్రీవిద్య మొదలగు దేశాభివృద్ధిదాయకంబులగు విషయంబు లిం దిమిడియున్నవి. కథకు కోనసీమ ప్రధాన సీమ. నీ నా మా తాత్పర్యాలను గమనింప దలంతువేని జ్యోతిని నీ చేతనుంచి వెలిగించు కొనుము.

వెల రూ. 1—0—0.

వలయువారు:

ఈశ్వర బుక్ డిపో,

రాజమండ్రి.

చేబోలు వెంకటరమణయ్యగారిచే ఇంపీరియల్ ప్రెస్ నందు ముద్రింపబడియె,

రాజమండ్రి.